జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 18 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 163 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:40 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారత్-అమెరికా మధ్య చర్చలు వాయిదా!

**అదనపు సుంకాలపై నెలకొన్న ఉత్కంఠ**

ఆగస్టు 25 నుంచి 29 తేదీ వరకు జరగనున్న భారత్%–%అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తదుపరి రౌండ్ చర్చలు వాయిదా పడే అవకాశం ఉంది. ఈ విషయం ఓ అధికారి జాతీయ మీడియా సంస్థ పీటీఐకి

మిగతా1 2లో..

## 21న ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి

**ఆహ్వానించిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్**

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీంలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆగస్ట్ 21న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవాలని ఈ సందర్భంగా ఆయనను

మిగతా 2లో..

రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఓట్ చోరీ, ఎస్ఐఆర్ గురించి చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ స్పందించారు.. ఆదివారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన జ్ఞానేష్ కుమార్.. ఓటర్లను తప్పుదారి పట్టించడానికి జరిగిన విఫల ప్రయత్నాలు.. రాజ్యాంగాన్ని అవమానించడం తప్ప మరేమీ కాదంటూ.. ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ పార్టీల సమక్షంలోనే ఓటర్ల జాబితా సవరణ జరిగిందన్నారు. ఆయా రాజకీయ పార్టీలు కావాలనే ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఎస్ఐఆర్ పై అసత్య ప్రచారం చేస్తున్నారు.. భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారంటూ జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. బిహార్ ఓటర్ల సవరణ అంశంపై వివరణ ఇచ్చిన ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందవచ్చన్నారు. ఎన్నికల సంఘానికి ఎలాంటి భేదభావాలు లేవు.. ఓటు హక్కు కోసం ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చు.. పౌరులు, పార్టీల మధ్య ఈసీ ఎలాంటి వివక్ష చూపించదంటూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలను మేం సమానంగా చూస్తాం.. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ విధానంలో అని పార్టీలను భాగస్వామ్యం చేశామన్నారు. కొందరు ఓట్ చోరీ పేరుతో అనవసర అనుమానాలు రేకెత్తిస్తున్నారు.. ఇది ముమ్మాటికీ రాజ్యాంగాన్ని అవమానించడమే అంటూ పేర్కొన్నారు.



# ఈసీ రాజ్యాంగబద్ధ సంస్థ..

- భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు
- అసత్య ప్రచారం చేస్తున్న పలు పార్టీలు
- ఈసీకి అధికార, ప్రతిపక్ష పార్టీ అనే తేడా ఉండదు
- ఓట్ చోరీ తరహా దుష్ప్రచారానికి భయపడం
- ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పక్షపాతం ఉండదు
- ఓట్ చోరీ ఆరోపణలపై సరైన ఆధారాలు చూపండి
- వాటిని అఫిడవిట్ రూపంలో మాకు సమర్పించండి
- ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ గ్యానేష్ కుమార్



ప్రస్తుతం దేశంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న ఓట్ చోరీ వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర వివరణ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) గ్యానేష్ కుమార్, ఎన్నికల సంఘం కమిషనర్లతో కలిసి ఆదివారం ఢిల్లీలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఓటు చోరీ అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రదాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఓట్ చోరీ ఆరోపణలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. రాహుల్ పేరు గానీ, పార్టీల పేర్లను గానీ ప్రస్తావించకుండానే గ్యానేష్ కుమార్%ౄ% ఓట్ చోరీ తరహా దుష్ప్రచారానికి

మిగతా 2లో..

## సీసీ ఫుటేజీలపై చట్టాన్ని మార్చింది

- ఈసీపై చర్యలు తీసుకోకుండా చట్టంలో మార్పు
- బాజాపాకు ఎన్నికల సంఘం సాయం చేస్తోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణ



ఎన్నికల సంఘం (ఈసీ)పై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేకుండా మోదీ సర్కార్ 2023లో ఓ చట్టం తీసుకువచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సాయం చేస్తున్నందు వల్లనే ఎన్ డీఏ సర్కార్ ఇలా చేసిందని పేర్కొన్నారు. బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఓ మార్గమని ఆయన అన్నారు. ఓటు చోరీ ఆరోపణలు చేస్తున్న విపక్షాలపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్

మిగతా 2లో..

# అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- తీరనున్న ఢిల్లీ ట్రాఫిక్ కష్టాలు
- ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే జాతికి అంకితం
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ



ఇకపై 20 నిమిషాల్లోనే నోయిడా నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు వెళ్లొచ్చు. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. 11 వేల కోట్ల హైవే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. అంతేకాకుండా %చీజ=%లో అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్–2 ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశారు. ఢిల్లీ శివారు ప్రాంతాలను కలుపుతూ 76 కిలోమీటర్లు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ప్రాజెక్ట్‌తో అనుసంధానం చేశారు. ఎయిర్‌పోర్టు సమీపంలోని అలీపూర్ నుంచి మహిపాల్‌పూర్ వరకు రోడ్ కారిడార్ నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ,

మిగతా 2లో..

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

**ఎన్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం, ప్రకటన**

- రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం
- ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా రాధాకృష్ణన్
- గతంలో తెలంగాణ గవర్నర్‌గా సేవలు



త్వరలోనే పలు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో దక్షిణాదిలోని కీలక రాష్ట్రం తమిళనాడు కూడా ఉంది. తమిళనాడు ఇప్పటిదాకా అడుగు కూడా పెట్టలేకపోతున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ..ఈ దఫా ఓ అదిరేటి వ్యూహంతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా ఇటీవలే ఖాళీ అయిన భారత ఉపరాష్ట్రపతి ఎన్నికలో తమ అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్ ను ఎంపిక చేసింది. ఈ మేరకు ఆదివారం రాత్రి జరిగిన ఎన్డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి

మిగతా 2లో..



## డ్రైవింగ్ పవర్ కార్ పరీక్షలు విజయవంతం

**త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు**

భారతదేశంలో మొదటి హైడ్రోజన్ రైలు త్వరలో ప్రయాణికుల కోసం పరుగులు పెట్టేందుకు రెడీ అయింది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లో హైడ్రోజన్ శక్తితో నడిచే డ్రైవింగ్ పవర్ కార్ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ రైలు రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.కేంద్ర ప్రభుత్వం గత ఏడాది హైడ్రోజన్ రైలు ప్రాజెక్టును ప్రకటించింది. 35 హైడ్రోజన్ రైళ్లను తయారు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్ట్ పర్యావరణ పరిరక్షణ కృషిలో చాలా కీలకం. ఇది డీజిల్ పై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. హైడ్రోజన్

మిగతా 2లో..

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

- మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉ ంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు. అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి

మిగతా 12లో..

## తెలంగాణ ఆర్టీసీలో కొలువుల జాతర

**పలు పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్!**

**ఖాళీగా ఉన్న 3,000 వరకు కండక్టర్ పోస్టులు**

**మొదటి విడతగా 1,500పోస్టుల భర్తీకి కసరత్తు**

**12 ఏళ్ల తర్వాత భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్!**

రాష్ట్రంలోని నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే శు భవార్త చెప్పనుంది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ %ు+ూ=ుజ% లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించుకుంది. దాదాపు 12 ఏళ్ల తర్వాత కండక్టర్ పోస్టుల

మిగతా 12లో..

## వచ్చే 3 రోజులు అతిభారీ వర్షాలు

**ఇప్పటికే పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు**

**ఉత్తర తెలంగాణలో పోటెత్తిన వరదలు**

**అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా ఉ త్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలకు వరదలు పోటెత్తాయి. మరోవైపు

మిగతా 12లో..

## వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్

- ఫార్మా ఎగుమతుల్లో నగరం అగ్రగామి
- ఐటీ, హెల్త్‌కేర్, సీడ్ ఎగుమతుల్లోనూ ముందంజ
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం
- రెరా చట్టంతో ఎస్టేట్ రంగంపై ప్రజల్లో విశ్వాసం
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

పారదర్శకత, బాధ్యతాయుత పాలన రియల్ ఎస్టేట్ రంగానికి బలమైన పునాది అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రెరా చట్టం వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. హైదరాబాద్‌లో మూడు రోజులు జరిగిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడారు.

మిగతా 12లో..



## మరో కుట్రకు తెరలేపుతున్న ప్రభుత్వం

- కాళేశ్వరం మోటార్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేస్తున్నారు
- పలుమార్లు ఆన్, ఆఫ్ చేయడంతో బేరింగ్‌లకు ప్రమాదం

**ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇలా తరచూ

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఈసీ జవాబుదారీగా ఉండాలి

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృథా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

మొదటిపేజీ తరువాయి..

ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రాధాకృష్ణన్%ొ% ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్ గా కొనసాగుతున్నారు. గతంలో మన తెలుగు రాష్ట్రం తెలంగాణకు కూడా ఆయన కొంతకాలం పాటు గవర్నర్ గా వ్యవహరించారు. జార ండ్ గవర్నర్ గానూ ఆయన పనిచేశారు. వెరసి రాజ్యాంగబద్ధ విషయాలపై మంచి పట్టున్న నేతగా సీపీ రాధాకృష్ణన్ కు మంచి పేరుంది. అధికార పక్షం అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాధాకృష్ణన్.. ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడం ఖాయమేనని చెప్పక తప్పదు. విపక్షం ఇండియా కూటమి ఎన్ని ఎత్తులు వేసినా%ొ% ఆ కూటమి విజయం సాధించే ఛాన్సే లేదన్న విశ్లేషణలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయాలపై ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలు చాలాకాలంగా ప్రత్యేక దృష్టి సారించారు. ఎలాగైనా తమిళనాడు రాజకీయాలపై పట్టు సాధించే



దిశగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో కొంతమేర ఫలితాలు వస్తున్నా%ొ% ఎదురు దెబ్బలే అధికంగా తగులుతున్నాయి. అయినా కూడా మోదీ, షాలు తమిళనాడు పాలిటిక్స్ పై ఎంతమాత్రం దృష్టి మరల్చడం లేదు. వచ్చే ఏడాది ఆరంభంలో తమిళనాడుకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన రాధాకృష్ణన్ ను ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం ద్వారా ఓ మోస్తరు ప్రయోజనం పొందవచ్చున్నది మోదీ, షాల భావనగా తెలుస్తోంది.

# ఈసీ రాజ్యాంగబద్ధ సంస్థ..

మొదటిపేజీ తరువాయి..

భయపడేది లేదని తేల్చి చెప్పారు. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీకి అధికార పార్టీ అని, ప్రతిపక్ష పార్టీ అనే తేడా ఎంతమాత్రం ఉండదని గ్యానేష్ కుమార్ స్పష్టం చేశారు. అసలు ఆ తరహా ఆలోచనే రాని విధంగా ఎన్నికల సంఘం పనిచేసుకుంటూ వెళుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పక్షపాతం ఉండదని చెప్పారు. ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటుగా బూత్ లెవెల్ దాకా ఓటరు జాబితాలను అందజేసి%ొ% ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేస్తామన్నారు. ఎప్పుడుబీ ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇదే జరుగుతుందని కూడా ఆయన వివరించారు. ఇక ఓట్ చోరీ గురించి ప్రధానంగా ప్రస్తావించిన గ్యానేష్ కుమార్%ొ% ఓట్ చోరీ అంటూ కొందరు ఓటర్ల పేర్లను, వారి ఫొటోలతో సహా బయటపెట్టారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతరుల ఓట్లను బహిరంగ పరచినట్లుగా మీ ఇంటి సభ్యుల ఓట్లను బహిర్గతం చేయగలరా? అని కూడా ఆయన ప్రశ్నించారు. పౌరులకు ఓటు హక్కు కల్పించడంతో పాటుగా వారి గోప్యతను కాపాడే బాధ్యత కూడా తమదేనన్నారు. ఈ లెక్కన ఓటర్ల అనుమతి లేకుండా వారి వివరాలను బహిర్గతం చేసినవారిపై తాము చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని కూడా ఆయన హెచ్చరించారు. ఓట్ చోరీ అంటూ ఆరోపణలు గుప్పించిన వారి వద్ద అందుకు సంబంధించిన ఆధారాలే లేవని కూడా గ్యానేష్ కుమార్ సంచలన వ్యాఖ్య చేశారు.

అలాంటి ఆధారాలు ఏమైనా ఉంటే%ొ%వాటిని అఫిడవిట్ రూపంలో తమకు సమర్పించాలని, వాటిని తాము పరిశీలించి అసలు వాస్తవమేమిటో చెబుతామన్నారు. ఓట్ చోరీ తరహా దుష్ప్రచారాలకు భయపడేది లేదని ఆయన కీలక వ్యాఖ్య చేశారు. ఇక బీహార్ ఓట్ల సవరణ జాబితా గురించి ప్రస్తావించిన సీఈసీ%ొ% దేశంలో ఎన్నికల సంస్కరణలు జరుగుతున్నాయని, అందులో బాగంగానే బీహార్ ఓటరు జాబితాను సవరిస్తున్నామన్నారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్న కుమార్%ొ% ఓటు కోసం దరఖాస్తు చేసుకోని వారికి ఎలా ఓటు హక్కు కల్పిస్తామని ప్రశ్నించారు.

## సీసీ ఫుటేజీలపై చట్టాన్ని మార్చింది

మొదటిపేజీ తరువాయి..

జ్ఞానేశ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. కొన్ని పార్టీలు, నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలకు ఈసీ భయపడేది లేదని అన్నారు. దీనికి కౌంటర్‌గా రాహుల్ గాంధీ మరోసారి ఈసీ, బీజేపీలపై తీవ్ర ఆరోపణలు చేశారు."ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీల విషయంలో కేంద్రం ప్రభుత్వం చట్టాన్ని మార్చింది. ఎలక్షన్ కమిషనర్లపై ఎటువంటి కేసులు నమోదు చేసేందుకు వీల్లేకుండా 2023లోనే చట్టం చేసింది. ఎందుకంటే, ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఎన్నికల సంఘం సాయం చేస్తోంది. ఓట్ల చోరీలో పాలుపంచుకుంటోంది. అందుకే ఈసీపై ఎవరూ చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతో ఆ చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. బిహార్‌లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టింది. అందులో భాగంగా తొలిరోజు ముగింపు సభలో రాహుల్ ప్రసంగిస్తూ, రాజ్యాంగాన్ని, 'ఒక వ్యక్తి- ఒక ఓటు' సూత్రాన్ని కాపాడుకునేందుకు తాము పోరాటం చేస్తున్నామని తెలిపారు.ఆగస్టు 17న ససారంలో ప్రారంభమైన 'ఓట్ అధికార్ యాత్ర' సెప్టెంబరు 1న పట్నాలో ముగుస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిహార్‌లో ఇదే అతి పెద్ద యాత్ర. ఈ 'ఓట్ అధికార్ యాత్ర' 24 జిల్లాలు, 60 అసెంబ్లీ స్థానాలను కవర్ చేస్తుంది. ఓటర్ల హక్కులను పరిరక్షించడం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి అవగాహన కల్పించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ యాత్రలో రాహుల్‌తో పాటు ఇండియా కూటమిలో భాగస్వాములైన ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, ఇతర పార్టీల నాయకులు పాల్గొంటారు. మరోవైపు బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది. నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా



జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఇంకా 15 రోజుల సమయం ఉందని, రాజకీయ పార్టీలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. తమను ఎవరూ భయపెట్టలేరని ఆయన వ్యాఖ్యానించారు. సీఈసీ ప్రెస్ మీట్ ముగిసిన కొద్ది నిమిషాల్లోనే కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగారు. "లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సూటి ప్రశ్నలకు సీఈసీ అర్థవంతంగా సమాధానం ఇవ్వలేదు. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి" అని విమర్శించారు. అధికారికంగా కాకుండా వర్గాల ద్వారా సమాచారం లీక్ చేసే ఈసీ, ఇప్పుడు నేరుగా మాట్లాడటం ఇదే మొదటిసారని ఆయన చురక అంటించారు. "రాహుల్ గాంధీకి సీఈసీ బెదిరింపుల విషయానికొస్తే, ఈసీ డేటాలోని వాస్తవాలనే రాహుల్ ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తన అసమర్థతతోనే కాకుండా, పచ్చి పక్షపాతంతో కూడా పూర్తిగా బట్టబయలైంది" అని జైరాం రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారు

మొదటిపేజీ తరువాయి..

పలువురు సీనియర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ రోడ్లు ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని అన్నారు. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని నృత్యం చేసేవారు దానిని తుంగలో తొక్కారని, బీఆర్ అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. గత ప్రభుత్వాలు సఫాయి చట్టం తీసుకొచ్చి వారిని బానిసలుగా చూశాయని అన్నారు. ముందస్తు సమాచారం లేకుండా పనికి హాజరు కాకపోతే పారిశుధ్య కార్మికులను ఒక నెల పాటు జైలుకు పంపే నిబంధన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1957లో ఉందని ఆరోపించారు. అటువంటి అన్యాయపరమైన చట్టాలను తమ ప్రభుత్వమే రద్దు చేసిందని అని పేర్కొన్నారు. హరియాణాలో ప్రతి ఉద్యోగ నియామకం అవినీతి ప్రభావానికి లోనైందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో హరియాణాలో డబ్బు ఖర్చు చేయకుండా నియామకం పొందడం కష్టంగా ఉండేది. కానీ హరియాణానలో నయాబ్ సింగ్ సైనీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో లక్షలాది మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు. "స్వాతంత్ర్య మహోత్సవాల మధ్య దేశ రాజధాని దిల్లీ, దేశంలో జరుగుతున్న అభివృద్ధికి సాక్ష్యంగా నిలుస్తోంది. దిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే-అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో కనెక్టివిటీ లభించింది. దీనివల్ల దిల్లీ, గురుగ్రామ్ మొత్తం ఎన్‌సీఆర్ ప్రజలకు ప్రయోజనం కలుగనుంది. దీంతో సమయం ఆదా అవుతుంది. పంద్రాగస్టున ఎర్రకోట నుంచి నేను దేశ ఆర్థిక వ్యవస్థ, ఆత్మనిర్భరత, దేశం ఆత్మవిశ్వాసంపై నమ్మకంతో మాట్లాడాను. నేటి భారత్ ఏం ఆలోచిస్తుంది, దాని కలలు ఏమిటి, సంకల్పం ఏమిటి అనే విషయాలను నేడు ప్రపంచమంతా చూస్తోంది. ప్రపంచం భారత్‌ను చూసినప్పుడు మొదటి దృష్టి దేశ రాజధానిపై పడుతుంది. అందుకే దిల్లీని అభివృద్ధికి మోడల్‌గా చేయాలి. అభివృద్ధి చెందుతున్న భారత రాజధాని అని అనిపించాలని అన్నారు. రేఖా గుప్తా నాయకత్వంలో దిల్లీలో జరుగుతున్న అభివృద్ధి గురించి మోదీ హర్ష వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం యమునా నది శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండటం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కాలంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల బురదను తొలగించినట్లు తనకకు సమాచారం అందిందని తెలిపారు. అంతేకాకుండా, దిల్లీలో చాలా తక్కువ సమయంలోనే 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో, ఈ ఎలక్ట్రిక్ బస్సులు దాదాపు 2,000 సంఖ్యను అధిగమిస్తాయని వివరించారు. ఇది గ్రీన్ దిల్లీ - క్లీన్ దిల్లీ మంత్రాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.'చాలా సంవత్సరాల తర్వాత, దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. గత ప్రభుత్వాలు దిల్లీని ఎలా నాశనం చేసి, ఇంత లోతైన గొయ్యిలోకి నెట్టాయో మనం చూడవచ్చు. మొదట ఆ గొయ్యిని నింపడానికి చాలా కృషి చేస్తాం. ఆ తర్వాతే పురోగతి కనిపిస్తుంది. దిల్లీలో మీరు ఎంచుకున్న ప్రభుత్వం కష్టపడి పనిచేస్తుందని, నగరం సమస్యల నుంచి త్వరలో బయటపడుతుందని నాకు నమ్మకం ఉంది' అని మోదీ అన్నారు. కాగా మల్టీ-మోడల్ కనెక్టివిటీతో ఢిల్లీలో రద్దీని తగ్గించడంలో కీలకంగా ఈ రోడ్డు ప్రాజెక్టులు నిలవనున్నాయి. ఢిల్లీ శివారు ప్రాంతాలను అనుసంధానించేలా 76 కిలో మీటర్ల అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ నిర్మితం అవుతుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా ఇకపై 20 నిమిషాల్లోనే నోయిడా నుండి ఢిల్లీ విమానాశ్రయానికి ప్రయాణికులు చేరుకోవచ్చు. ఢిల్లీ రింగ్ రోడ్‌లో రద్దీని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే తగ్గిస్తుంది. విమానాశ్రయానికి సమీపంలోని అలీపూర్ నుండి మహిపాల్‌పూర్ వరకు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ఏర్పాటయ్యింది. దాదాపు రూ. 7,716 కోట్ల వ్యయంతో నిర్మాణం జరిగింది. ముండ్కా, బక్కర్‌వాలా, నజాఫ్‌గఢ్ ద్వారకలను 4- 6 లేన్ల హైవే కలపనుంది. ఢిల్లీ-చండీగఢ్, ఢిల్లీ-రోహతక్ సోనిపట్ వంటి ప్రధాన మార్గాలను అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ కలపనుంది.10.1 కిలో మీటర్ల పొడవైన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ఢిల్లీ విభాగాన్ని దాదాపు రూ.5,360 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ విభాగం యశోభూమి, %ణవీ=జ% బ్లూ లైన్, ఆరెంజ్ లైన్, రాబోయే బిజ్వాసన్ రైల్వే స్టేషన్ ద్వారకా క్లస్టర్ బస్ డిపోకు మల్టీ-మోడల్ కనెక్టివిటీని కూడా అందిస్తుంది.అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-%××% అలీపూర్ నుండి డిచాన్ కలాన్ స్ట్రెచ్‌తో పాటు బహదూర్‌గఢ్, సోనిపట్‌లకు కొత్త లింక్‌లు దాదాపు రూ.5,580 కోట్లతో నిర్మితం అయ్యింది. ఇది ఢిల్లీలోని ఇన్నర్ ఔటర్ రింగ్ రోడ్లు, ముకర్బా చౌక్, ధౌలా కువాన్ , 9వ నెంబర్ జాతీయ రహదారి వంటి రద్దీ ప్రదేశాలలో ట్రాఫిక్‌ను సులభతరం చేస్తుంది.

## మరో కుట్రకు తెరలేపుతున్న ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తిరిగి ప్రారంభించడం వల్ల మోటార్లలోని కీలకమైన బేరింగ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్లు పాడైపోయిన తర్వాత, దానిని సాకుగా చూపి తమను బద్నామ్ చేయాలన్నదే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) అధికారులు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారని హరీశ్ రావు గుర్తుచేశారు. మోటార్లను ఈ విధంగా ఆపరేట్ చేయడం సురక్షితం కాదని వారు స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం వారి సూచనలను పెడచెవిన పెడుతోందని ఆయన మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన రాజకీయాల కోసం రైతులపై పగ తీర్చుకుంటున్నదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కట్టిన ఇల్లు.. పెట్టిన పొయ్యిలాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే, ఈ ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి వదులుతూ ప్రాజెక్టును పడావు పెట్టిందని మండిపడ్డారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో 62 వేల క్యూసెక్కుల వరద వస్తున్నదని, మధ్యాహ్నం తర్వాత కడెం ప్రాజెక్టుకు 1.5 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నదని పేర్కొన్నారు. నందిమేడారంలో కట్క ఒత్తితే రోజుకు రెండు టీఎంసీల నీళ్లు వచ్చి మిడ్ మానేరులో పడతాయని వివరించారు. అన్నపూర్ణ రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయని, వెంటనే మోటర్లు ఆన్ చేయాలని వారం రోజుల క్రితమే ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాశానని తెలిపారు. అయినప్పటికీ ఆన్ చేయలేదని, ఇది ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమని మండిపడ్డారు. ఈ కారణంగానే గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని డ్యాము లు ఖాళీగా ఉన్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. నీళ్ల విలువ ఉత్తమ్, రేవంత్‌కు తెలియదని విమర్శించారు. రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖకు మంత్రి ఉన్నాడా? ఈ ముఖ్యమంత్రికి సోయి ఉన్నదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 30 టీఎంసీల మిడ్‌మానేరులో ఉన్నది కేవలం పది టీఎంసీలేనని, ఎల్ఎండీలో 24 టీఎంసీల్లో 7 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి ఈ ప్రభుత్వాన్ని నడపడం చేతనవడం లేదని విమర్శించారు. ఈ రిజర్వాయర్లు అన్నింటినీ నింపితే యాసంగిలో లక్షల ఎకరాల్లో పంట పండుతుందని పేర్కొన్నారు. ఎల్లంపల్లిలో ఏడు మోటర్లు నడిపితే 22,000 క్యూసెకులు మిడ్ మానేరుకు వస్తాయని, మూడు మోటర్లే ఎందుకు నడుపుతున్నారని నిలదీశారు. కాళేశ్వరం మోటర్లను ఆన్‌చేసి రిజర్వాయర్లను, చెరువులను నింపాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గోసపుచ్చుకుంటున్నదని, ఎరువుల కోసం, పంట బీమా కోసం, కరెంటు కోసం, చివరికి నీళ్లు ఇచ్చేందుకు కూడా గోసపెడుతున్నదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రోజుకు రెండు టీఎంసీలు తెచ్చే వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి పెట్టిందని చెప్పారు. ఎరువుల బస్తాల కోసం రైతులు గత పదేండ్లలో ఎన్నడూ అరుగుల మీద పడుకోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనని మండిపడ్డారు. చెప్పులను లైన్‌లో పెట్టి అరుగుల మీద పడుకునే రోజులు మళ్లీ వచ్చాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు.

## భారత్-అమెరికా మధ్య చర్చలు వాయిదా!

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. అమెరికా ప్రతినిధి బృందం తన భారత పర్యటనను వాయిదా వేసినట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింతగా పెంచుకునే లక్ష్యంతో ఐదు ముందస్తు రౌండ్ల తర్వాత ఈ ఆరో రౌండ్ చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల భారతీయ వస్తువులపై అమెరికా అధిక సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.అమెరికా పెంచిన సుంకాలు ఆగస్టు 7 నుండి అమల్లోకి వచ్చాయి. దీనికితోడు రష్యా నుంచి ముడిచమురు, సైనిక పరికరాలు కొనుగోలు చేసినందుకు భారత్‌పై గుర్రుమన్న అగ్రదేశం అదనంగా మరో 25 శాతం లెవీ విధించింది. ఈ సుంకం ఆగస్టు 27 నుంచి ప్రారంభం కానుంది. ఈ రెండు సుంకాలతో భారత ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాలు 50 శాతానికి పెరిగాయి.ఇదిలా ఉంటే.. వ్యవసాయం మరియు పాడి పరిశ్రమ వంటి రాజకీయంగా సున్నితమైన రంగాల్లో తమకు సానుకూలంగా వ్యవహరించాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి చేసింది. కానీ భారత ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. లెవీలు తగ్గిస్తే సన్నకారు రైతులు, పశువుల పెంపకందారుల జీవనోపాధికి ముప్పు ఏర్పడుతుందని అగ్రరాజ్యానికి స్పష్టం చేసింది. దీంతో ఆగ్రహానికి లోనైన అమెరికా భారత్‌పై సుంకాల భారం మోపుతోంది. అమెరికా కొత్త సుంకాలను ప్రకటించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ దేశీయ పరిశ్రమలు మరియు రైతులకు మద్దతిస్తామని నొక్కి చెప్పారు. తాజాగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ఈ అంశంపై స్పందించారు. 'స్వదేశీ' ఉత్పత్తులపై తిరిగి దృష్టి పెట్టాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులు, మత్స్యకారులు, పశువుల పెంపకందారుల సంక్షేమంపై భారత్ రాజీపడదని పునరుద్ఘాటించారు.'భారత్‌లోని రైతులు, మత్స్యకారులు, పశువుల పెంపకందారులకు సంబంధించి వారి ఉపాధికి గండికొట్టే హానికరమైన విధానానికి వ్యతిరేకంగా మోదీ గోడలా నిలబడుతున్నారు. మా రైతుల విషయంలో ఎలాంటి రాజీని అంగీకరించబోం' అని వెల్లడించారు. అయితే భారత్%-%అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ.. ఇప్పుడు జరిగే ద్వైపాక్షిక చర్చలు సానుకూలంగా కనిపిస్తున్నాయి. రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధంపై కొద్ది రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో భేటీ అయిన విషయం తెలిసిందే. పలు అంశాలపై ఇరు దేశాల నేతలు చర్చించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగైతే అవి భారత్‌పై అమెరికా వాణిజ్య ఆంక్షలను ప్రభావితం చేయవచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

## 21న ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు కొత్త హాస్టళ్లను ప్రారంభించనున్నారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ హాస్టళ్లు 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించగలవు. అలాగే, గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే మరో రెండు హాస్టళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరగనుంది. ప్రస్తుతం ఓయూలో 25 హాస్టళ్లలో సుమారు 7,223 మంది విద్యార్థులు నివసిస్తున్నారు. కొత్తగా ప్రారంభించనున్న హాస్టళ్లు అదనపు వసతిని అందించనున్నాయి. అదనంగా, దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ నిర్మాణానికి కూడా సీఎం భూమిపూజ చేయనున్నారు.అదే రోజు ఓయూలోని టాగూర్ ఆడిటోరియంలో 1000 మందికి పైగా ప్రొఫెసర్లు, విద్యార్థుల సమక్షంలో "తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు - ప్రభుత్వ ప్రణాళిక" అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొననున్నారు. 20 ఏళ్ల తర్వాత ఓయూలో ముఖ్యమంత్రి హోదాలో ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి కావడం విశేషం. ఈ సందర్భంగా "సీఎం రీసెర్చ్ ఫెలోషిప్" మరియు విదేశీ విద్యార్థి పర్యటనలకు ఆర్థిక సహాయ పథకాలను కూడా ప్రారంభించనున్నారని వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు.

## డ్రైవింగ్ పవర్ కార్ పరీక్షలు విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

వంటి శుభ్రమైన ఇంధనంతో డీజిల్ ను రీప్లేస్ చేయొచ్చు. దీని వలన కార్బన్ ఉద్గారాలు తగ్గి దేశానికి అవసరమైన ఇంధనాన్ని దిగుమతి చేసుకోవాల్సిన అవసరం తగ్గుతుంది. ఈ ప్రయత్నం భవిష్యత్ భారతాన్ని నిర్మించే ముఖ్యమైన అడుగు అని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. భారతదేశంలో మొదటి హైడ్రోజన్ రైలు హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ వరకు



ప్రయాణిస్తుంది. ఈ రైలు రోజుకు రెండు సార్లు 356 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. 10 బోగీలతో ఉన్న ఈ రైలు రోజుకు 2600 మంది ప్రయాణికులను తీసుకెళ్లగలదు. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనా తర్వాత హైడ్రోజన్ రైళ్లను నడిపే ఐదో దేశంగా భారత్ నిలుస్తుంది. ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మరియు పొడవైన హైడ్రోజన్ రైలుగా ఉంటుంది. ఇది పూర్తిగా కాలుష్య రహితమైన రైలు. గంటకు 110 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ రైలు బోగీల తయారీ పూర్తయింది. ఈ ప్రాజెక్టును ఇండియన్ రైల్వే హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ఇన్నోవేషన్ పేరుతో అభివృద్ధి చేస్తోంది. రెండు డీజిల్ పవర్ కార్లను హైడ్రోజన్ ఇంధన కణాలతో మార్చారు. ప్రతి పవర్ కారు 220 కిలోల హైడ్రోజన్‌ను నిల్వ చేస్తుంది. భద్రత కోసం అనేక చర్యలు తీసుకున్నారు. హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ కలిసి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి మాత్రమే విడుదలవుతుంది.

## సింగరేణి సిఎండిని కలిసిన గిరిజన ఉద్యోగుల నూతన కమిటీ



**జైపూర్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సెంట్రల్ కమిటీ సభ్యులు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అధ్యక్షుడు ధరావత్ పంతుల, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఇటీవల జరిగిన ఎన్నికల ప్రక్రియను వివరించి, రోస్టర్ వెరిఫికేషన్, ప్రమోషన్ పాలసీ వంటి గిరిజన ఉద్యోగుల సమస్యలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని చర్చించారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.సిఎం డి బలరాం, డైరెక్టర్ గౌతమ్ పోట్రు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ గిరిజన ఉద్యోగుల న్యాయపూరితమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. జనరల్ మేనేజర్లు, లైజాన్ సెల్ అధికారులు కూడా పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆంగోత్ భాస్కరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోకాళ్ల తిరుమలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్, వైస్ ప్రెసిడెంట్ భూక్య వెంకట్రామ్, డిప్యూటీ జి.ఎస్. బి.కృష్ణ, జాయింట్ సెక్రటరీ ఏ.ఉపేందర్, ఇల్లందు ఏరియా ప్రెసిడెంట్ బి.కిషన్, కొత్తగూడెం ఏరియా సెక్రటరీ హీరోలాల్, మణుగూరు ఏరియా లైజాన్ ఆఫీసర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం మంచిర్యాల కార్పొరేషన్‌లోని 5 గ్రామాలకు నూతన కమిటీ




**మంచిర్యాల, 17, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కార్పొరేషన్ లోని 5 గ్రామాలు అనగా వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట్, నమ్నూర్, నర్సింగపూర్లోని మున్సిపల్ కార్మికులు ఆదివారం తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా వారి సంఘంలో చేరారు .ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు దేవి సత్యం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . గౌరవ అధ్యక్షులు, కార్మికులు ఆ సమస్యల మీద చర్చించుకొని ఈ 5 గ్రామాలకు కమిటీని ఎన్నుకున్నారుణ్ . అధ్యక్షులుగా చిప్పకుర్తి అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరి మల్లేష్, కోశాధికారి గాడిపెల్లి స్వామి, చిప్పకుర్తి మహేందర్, ఉపాధ్యక్షులుగా గజ్జల రమేష్, మిట్ట సంపత్, సలహాదారుడిగా చీమల రాజకుమార్ లను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకు లు, కార్మికులు కోకిల శ్రీనివాస్, దాసరి సుమన్, సారాయ్య, లింగయ్య, బరిగేల ,సవీన్, మాడుగుల నవీన్ పాల్గొన్నారు.

## వజ్జల రమేష్ బాబుకు నాతో ప్రాణ హాని ఉందని చేసిన ఆరోపణలు అవాస్తవం - కారం నానయ్య

**– నేను కబ్జాదారుడిని కాదు కొనుగోలు దారు డిని మీరు భూమి అమ్మలేదని వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేస్తారా**



**సిర్పూర్ టౌన్, ఆగస్టు 17, ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి బొజ్జల రమేష్ బాబు మాపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని,ప్రెస్మీట్లో కారం నానయ్య, బొడ్డు తిరుపతి అన్నారు.కారం నానయ్య మాట్లాడుతూ! నేను వ్యవసాయ కౌలు దారుడిని బొడ్డు తిరుపతికి చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నానని అన్నారు. నాపై రిటైర్డ్ టీచర్ వజ్జల రమేష్ బాబు అసత్య ఆరోపణలు చేస్తూ అవమాన పరుస్తున్నారని అన్నారు. నాతో వజ్జల రమేష్ బాబుకు ప్రాణహాని ఉందని, అదేవిధంగా ఇసుకను తరలిస్తున్నానని నాపై అసత్య ఆరోపణ చేస్తున్నారని, ఒకవేళ నేను ఇసుక తరలిస్తే నాపై తాసి ల్దార్ కైన మైనింగ్ అధికారు ల కైన ఫిర్యాదు చెయ్యాలి, కానీ నన్ను రాజకీయ పరం గా దెబ్బ తీయడానికి అసత్య పనులు చేసి అవమాన పరిస్తే సహించేది లేదని, అన్నారు. బొడ్డు తిరుపతి మాట్లాడుతూ! నేను భూమి కబ్జా చేశానని వజ్జల రమేష్ బాబు చేసిన ఆరోపణలు అవాస్తవం నేను కొనుగోలుదారుడిని నేను వజ్జల విష్ణు ప్రసాద్, వద్ద నుండి 3 ఎకరాల 10 2009లో కొనుగోలు చేసేందుకు ఒప్పందం జరిగి డబ్బులు చెల్లించానని, అదే సమయంలో వజ్జల విష్ణు ప్రసాద్, తమ్ముడు వజ్జల శ్రీనివాస్ చెందిన 3 ఎకరాల10 సెంట్లు భూమిని అమ్ముదామని చరవాణి ద్వారా తెలపడంతో తన భూమికి సంబంధించిన డబ్బులను కూడా చెక్కు రూపంలో వజ్జల విష్ణు ప్రసాద్‌కు చెల్లించానని కానీ అప్పటినుండి ఇప్పటి వరకు వజ్జల శ్రీనివాస్ తన భూమిని నా పేరును రిజిస్ట్రేషన్ నమోదు చేయలేదని అన్నారు. మాపై ఆరోపణలు చేసిన ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు వజ్జల రమేష్ బాబు, నాకు భూమి అమ్మిన వజ్జల విష్ణు ప్రసాద్, వజ్జల శ్రీనివాస్ అన్నయ్య అవుతారని అన్నారు.నేను భూ ఖబ్జా దారుడిని కాదని కొనుగో లు దారుడైనని అన్నారు. మీరు నాకు భూమి అమ్మ లేదని, డబ్బులు తీసుకో లేదని మండలంలో ఉన్న వెంకటేశ్వర ఆలయంలో దేవునిపై ప్రమాణం చేసి చెప్తే నా అదినయంలో ఉన్న3 ఎకరాల 10 సెంట్లు భూమి విడిచి పెట్టడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు లేదంటే నాకు వజ్జల శ్రీనివాస్ 3ఎకరాల 10 సెంట్ల భూమిని అమ్ముతానని చరవానికి మాట్లాడి దానికి సంబం ధించిన డబ్బులను చెక్కు రూపంలో వజ్జల విష్ణు ప్రసాద్ కు చెల్లించానని వెంకటేశ్వర ఆలయంలో దేవుని పై ప్రమాణం చేస్తా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తారా అని ప్రశ్నించారు. డబ్బులు తీసుకొని ఇప్పటివరకు నా పేరున రిజిస్ట్రేషన్ చేయలేదని అన్నారు. వజ్జల రమేష్ బాబు అసత్య ఆరోపణలను మీడియా సమావేశంలో ఖండించిన బొడ్డు తిరుపతి.



# ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**ప్రత్యేక అధికారి హరికిరణ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 17, (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఆదివారం కడెం ప్రాజెక్టు, పాండ్వాపూర్–రాంపూర్ వంతెనలు, పంట పొలాలను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో గ్రామస్తులను కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలలో వరద నీరు చేరిందని తెలిపారు. ఈ నెల 20 వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటలకు నష్టం వాటిల్లితే రైతులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కడెం, స్వర్ణ, శ్రీరాంసాగర్ తదితర ప్రాజెక్టుల్లో నీరు అధికంగా చేరుతుండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారని చెప్పారు. చేపలు పట్టేవారు, రైతులు, పశువుల కాపరులు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశముందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యశాఖ ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అవసరమైన సేవలు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, వైద్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ, సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రాజెక్టులలోకి భారీగా వరద నీరు చేరుతుండడంతో సమీప గ్రామాల ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ నీటిని దిగువకు వదలడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన ప్రతి మండలంలో ఎన్ డి ఆర్ ఎఫ్, బెటలియాన్, పోలీస్, రెస్క్యూ టీములు సిద్ధంగా ఉన్నాయని, 24 గంటలు కంట్రోల్ రూమ్ (9100577132) అందుబాటులో ఉందని తెలిపారు. వాగులు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు, రైతులు, మత్స్యకారులు, అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్ళవద్దని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు గోవింద్, శ్రీనివాస్, అంజి ప్రసాద్, రమణ, డా. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల కాలనీల సమస్యలను పరిష్కరించాలి

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి**





**మంచిర్యాల, 17, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కే–6 కాలనీ, డిస్పెన్సరీ ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆదివారం బస్తీబాట నిర్వహించారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి కంపెనీ క్వాటర్లలో ఉంటున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ చాలా దుర్భరమైనటువంటి స్థితిలో ఉన్నదని,ఎప్పుడో కట్టిన డ్రైనేజీ వ్యవస్థ ఎత్తుగా ఉండడం క్వార్టర్లు కిందికి ఉండటం చేత డ్రైనేజీ నీరంతా ఇంటిలోకి వస్తున్నదని దాంతో నిత్యవసర వస్తువులు, సామాను, బియ్యం బస్తాలు, అన్ని కూడా తడవడం జరిగిందని తాము ఆర్థికంగా మానసికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఫ్రిడ్జ్ ఇతర ఎలక్ట్రికల్ వస్తువు లకు కూడా వరద నీరు తాకే ప్రమాదం ఉన్నదని దానితో ఎలక్ట్రిక్ ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉన్నదంటూ అక్కడి కార్మికులు, కుటుంబాలు వారి బాధలను సమస్యలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డికి కాలనీ వాసులు చెప్పుకున్నారు. ఈ సమస్యలన్నింటినీ స్థానిక ఏరియా జిఎంకు, సివిల్ డిపార్టు మెంటు డివైజియం దృష్టికి తీసుకువెళ్లి అదేవిధంగా సమస్య పరిష్కారం అయ్యే దిశగా చూస్తామని అయన వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వంత ఇంటి పథకం ఆవశ్యకతను కార్మికులకు, కుటుంబ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుళ్ళ.బాలాజీ, బ్రాంచ్ నాయకులు సాయిళ్ళ. శీను, వెంకట్ రెడ్డి,మెడివెల్లి శ్రీనివాస్, పెరుక సదానందం, శ్రీపతి బానేష్, ప్రతాప్, తోడే సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప విడుదల చేయాలి


**– ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి**
**– మంచిర్యాల జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఈదునూరి అభినవ్**
**– జిల్లాలో నేటి నుంచి 23వరకు సమరభేరి జీపు జాత**




**మంచిర్యాల, 17, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని మంచిర్యాల జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఈదునూరి అభినవ్ డిమాండ్ చేశారు. ఆదివారం అయన మాట్లాడుతూ, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలనీ,గురుకుల పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలి. ప్రతి గురుకులకు సొంత భవనాలు నిర్మించాలి ప్రతి హాస్టల్లో వారానికి ఒకసారి మెడికల్ చెకప్ తో పాటు మెడికల్ కిట్టు ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తదితర సమస్యలను పరిస్కరించాలని 2025 ఆగస్ట్ 18–23వరకు సమరభేరి జీపు జాత జరుగుతుందని బెల్లంపల్లి నుంచి ఈ జీపు యాత్ర ప్రారంభం కానుందని, ఈ జాతను విజయవంతం చేయాలని, నేటి జీపు జాత ప్రారంభ సభకు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు "శనిగరపు రజినీకాంత్" హాజరు అవుతున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యారంగ పరిరక్షణ–సంక్షేమ హాస్టల్లో సమస్యలపై %ఐఓ।% జిల్లా వ్యాప్తంగా జీపు యాత్ర చేపడుతుంది. 2025 ఆగస్టు 18న యాత్రలో 3 నియోజకవర్గాలు,18 మండలాలు, హాస్టల్స్, పాఠశాలలు, కళాశాలలు, నిర్విరమంగా మంచిర్యాల జిల్లా సెంటర్ వరకు ఈ యాత్ర కొనసాగుతుందని, ఇందులో ముఖ్యంగా సర్వేలు నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లడం జరుగుతుంద న్నారు విద్యారంగ సమస్యలపై అనునిత్యం సమరశీల పోరాటం నిర్వహిస్తు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు సాగుతూ అందరికీ విద్యా అందుబాటులోకి రావాలని చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నిరంతరం మహోత్తర విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు .మంచిర్యాల జిల్లాలో స్కూల్స్, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ హాస్టల్స్ అదేవిధంగా కళాశాల హాస్టల్స్ వీటిలో సొంత భవనాలు కొన్ని మాత్రమే ఉన్నాయని, మిగతావి అద్దె భవనాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. పాఠశాలలో మంచినీరు, తరగతి గదులు, సరిపడా మరుగుదొడ్లు లేక అస్వస్థలు పడుతున్నారు. విద్యార్థులకు రెగ్యులర్ కాస్మోటిక్ చార్జీలు, బట్టలు, దుప్పట్లు ఇవ్వడం లేదు. అమ్మాయిల పరిస్థితి మరి దారుణంగా ఉంది పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జిని పెంచాలి. విద్యార్థులకు కడుపు నింపకపోగా కాళీ కడుపులు మిగిలిస్తున్నారు ఫలితంగా విద్యార్థుల అనారోగ్యాలకు గురవుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు జబ్బు వస్తే సకాలంలో వైద్యం చేయలేనీ దీన పరిస్థితుల్లో నెలకొందని కావున ఈ సమరభేరి జీపు జాతను విజయవంతం చేయాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా కమిటిగా విద్యార్థులను, ఉపాధ్యాయులను, మేధావులను కోరుతున్నామని తెలిపారు.

# కార్మికుడు పదవీ విరమణ చేసిన రోజునే సిపిఆర్ఎంఎస్ కార్డు అందించాలి

**ఏఐటియుసి (గుర్తింపు సంఘం) యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరవి రాజకుమార్**



**మంచిర్యాల, 17, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** కార్మికుడు పదవీ విరమణ చేసిన రోజునే సిపిఆర్ఎంఎస్ కార్డు అందించాలని ఏఐటియుసి (గుర్తింపు సంఘం) యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరవి రాజకుమార్ లు కోరారు. సింగరేణి ఉద్యోగులకు సంబం ధించిన సిపిఆర్ఎంఎస్ పై శనివారం రాత్రి వరకు జరిగిన సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి (గుర్తింపు సంఘం) యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరవి రాజకుమార్ లు పాల్గొన్నారు . పలు విషయాలపై సింగరేణి యాజమాన్యంతో చర్చించడం జరిగిందని వారు పూర్తి వివరాలను ఆదివారం తెలిపారు. ముఖ్యంగా కార్మికుడు పదవీ విరమణ చేసిన రోజునే సిపిఆర్ఎంఎస్ కార్డు కార్మికుడికి అందించాలని, కార్మికుడు వైద్యం చేయించుకున్న తర్వాత ఎంత బిల్ అయిందో కార్మికుడికి అందజేయాలని, అదేవిధం గా మిగిలిన బ్యాలెన్స్ ని కూడా కార్మికుడికి తెలియజేయాలని, ఇప్పుడు చెల్లిస్తున్న 8 లక్షలను 10 లక్షలకు పెంచాలని, రిటైర్ కార్మికులు కంపెనీ హాస్పిటల్ లో వైద్య సౌకర్యం పొందినప్పుడు రికవరీ చేస్తున్న 40 శాతం రికవరీ చేయవద్దని ఈ విషయం గతంలోనే డైరెక్టర్ (పా) మీటింగ్‌లో యాజమాన్యం ఒప్పుకోవటం జరిగిందని తెలిపారు. గత స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యం ఒప్పుకున్నట్లుగా హైదరాబాద్‌లో రిటైర్డ్ కార్మికులకు ప్రతినెలా ఇచ్చే మెడిసిన్ ఇవ్వాలని, సిపిఆర్ఎంఎస్ కార్డు తో విజయ డయాగ్నస్టిక్స్ సెంటర్లో కూడా పరీక్షలు చేయించడానికి అవకాశం కల్పించా లని, గతంలో ప్రకటించినట్లుగా వెంటనే హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని, రిటైర్డ్ కార్మికులకు విజయవాడలోని హాస్పిటల్స్ లో కూడా వైద్య సౌకర్యం కల్పించాలని, హైదరాబాదులో నూతనంగా నిర్మిస్తున్న ఎయిమ్స్ హాస్పిటల్ లో కూడా రిటైర్డ్ కార్మికులకు సిపిఆర్ఎంఎస్ కార్డు పై వైద్య సౌకర్యం అందించాలని మాట్లాడటం జరిగిందని నాయకులు తెలిపారు . ఈ అన్ని విషయాలపై అంగీకరించి అమలు చేస్తామని యాజమాన్యం తెలియజేసిందన్నారు .ఈ సమావేశంలో సి అండ్ ఎం డి ఎన్ బలరాం గారితో పాటు డైరెక్టర్ (పా) ,డైరెక్టర్ (ఈ %ఇ% ఎం ),డైరెక్టర్ (ఆపరేషన్), డైరెక్టర్ (పి పి) ఇతర ఉన్నతాధికారులందరూ పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం

**జల్లు గూడ, సుంగు గూడా గ్రామాల్లో వైద్య పరీక్షలు మందుల పంపిణీ**





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 17 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జల్లు గూడ. సుంగు గూడా గ్రామాల్లో వైద్య శిబిరాలు. ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని పి.హెచ్.సి డాక్టర్ భీమ్రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది పేద ప్రజలు చికిత్స పొందాలన్నారు ఉచిత వైద్య సిబిరంలో రెండు గ్రామాల వారికి. పెద్దలకు. పిల్లలకు. గర్భిణీలకు. పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరియు రక్త పరీక్షలు చేశారు. వైద్య శిబిరంలో ఆధునిక పరికరాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు. చర్మ వ్యాధులు వైద్య శిబిరంలో రోగులను పరీక్షించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ భీమ్రావు.కళ్యాణి.హెల్త్ అసిస్టెంట్ రమేష్. శంకర్. ఆశా వర్కర్ శకుంతల. పంచాయతీ సెక్రటరీ అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో నీట మునిగిన పంట పొలాలు

**– నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి**
**– భారీ వర్షంతో మునిగిన పంట పొలాలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**





**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి ఆగస్టు 17 :** బజారత్నూర్ మండలంలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలో పంట పొలాలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నష్టపోయిన రైతులకు పలకరించి ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందేలా నా వంతు ప్రయత్నం చేస్తానని భరోసా కల్పించారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతీ గుంట భూమిని రికార్డు చేసి నివేదిక అందజేయాలని ప్రతీ ఒక్క రైతుకు న్యాయం జరిగేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే శ్యాంసుందర్. డిప్యూటీ తాసిల్దార్ హీరాలాల్. గిర్ధవార్ నూర్ సింగ్. మరియు రైతులు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సోన్, ఆగష్టు 17 (ప్రజాజ్యోతి) :** సోన్ మండల్ న్యూ బొప్పరం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో ఆలయాలకు వచ్చిన భక్తులు వారిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారుల కృష్ణుని వేషాలు గోపికల వేషధారణ భక్తులను ఆకట్టుకున్నాయి, శ్రీకృష్ణ జన్మాష్టమీ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.చిన్నారులతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యాక నర్సయ్య,ఆకారం చిన్నయ్య, భక్త బృందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 50 వేల విరాళం అందజేసిన కరిపే రాజ్ కుమార్



**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ముక్తినాథ వైద్యనాథేశ్వరాలయం(శివ ఆలయం)అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన కరిపే రాజ్ కుమార్ 50 వేల రూపాయలు విరాళంగా అందజేసి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయన సేవాభావాన్ని కొనియాడారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే రాజ్ కుమార్ విరాళం ఆలయ నిర్మాణానికి తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని ప్రశంసించారు

## రహదారిపై నిలిచిన నీరు.. ప్రమాదానికి బాధ్యులు ఎవరు?





**మంచిర్యాల రూరల్ ఆగష్టు 17 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నేషనల్ హైవే–63 పై వర్షపు నీరు నిలిచి రెండు రోజులు గడుస్తున్నా కార్పొరేషన్ అధికారులు, నేషనల్ హైవే ప్రాజెక్టు అధికారులు వర్షపు నీరు తొలగించకుండా చోద్యం చూడడం గమనార్హం. ఏసీసీ ఫ్యాక్టరీ వెళ్లే ప్రధాన జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు రహదారి రోడ్డుపై గుంతలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా ముల్కల్ల నేషనల్ హైవే రహదారిపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు వాహనాలు రోడ్డుపై నడపలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షపు నీరు తొలగించాల్సిన అధికారులు మొద్దు నిద్ర మేల్కొని వెనువెంటనే నీరు తొలగించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- డీఎస్పీ వెంకటేశ్వర్లు
- దేవరకద్రలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు





**దేవరకద్ర ఆగస్టు 17 ప్రజాజ్యోతి** లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక డిఎస్పి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి తొమ్మిది గంటల వరకు డీఎస్పీ ఆధ్వర్యంలో గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. పురవీధుల గుండా మొత్తం పోలీసు బృందాలు విడివిడిగా తిరుగుతూ లైసెన్స్ లేని వాహనాలను ఆర్సి లేని వాహనాలను ఎలాంటి పత్రాలు కూడా లేని వాహనాలను పోలీసులు స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ డిఎస్పి యువకులతో మాట్లాడుతూ యువకులు వాహనాలు నడిపేటప్పుడు కాస్త జాగ్రత్తగా నడపాలని ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా లైసెన్సులు ఏర్పాటు చేసుకోవాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడిస్తే అలాంటి వారిపై చట్టం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒకరు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకపోతే ప్రాణానికి హానికరం అవుతుందని అందుకు తప్పనిసరిగా వాహనాలు నడిపేవారు హెల్మెంట్ ధరించాలని ఆయన కోరారు. గతంలో చాలా ప్రమాదాలు జరిగాయని అలా జరగకుండా ఉండేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే యువకులు ప్రజలు సైబర్ నెరగల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని వారికి ఎటువంటి పిన్ నెంబర్ గాని అకౌంట్ నెంబర్ గాని చెప్పరాదని ఆయన సూచించారు. ప్రతి ఒకరు కూడా సైబర్ నెరగల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కూడా పోలీసులకు సహకారాలు అందించాలని ఆయన ప్రజలకు యువకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు రామకృష్ణ, శ్రీనివాసులు, ఎస్సై నాగన్న, వివిధ మండలాల్లో పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఎస్సైలు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది వారు ఫోర్సు తదితరులు పాల్గొన్నారు.

## దళితుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- మద్దూర్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన దళిత సంఘ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు17:** హైదరాబాదులోని మొండ మార్కెట్లో ఒక మార్వాడి సాయి,కిరణ్ అనే దళితుడి పై కులం పేరుతో దూషిస్తూ ఈడ్చుకుంటూ కొట్టుకుంటూ దాడిచేసిన మార్వాడిల పై మద్దూరు అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆదివారం అంబేద్కర్ సంఘం దళిత సంఘాలు ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈశ్వర మాట్లాడుతూ రోడ్డుపై ఉంచిన కారును పక్కకు తీయమనందుకే దళిత కులానికి చెందిన సాయికిరణ్ పై మార్వాడీలు దాడి చేయడం ఖండిస్తున్నాం అన్నారు. సాయి కిరణ్ ను ఎందుకు కొడుతున్నారు అని యాదవ్ కులానికి చెందిన వ్యక్తి అడిగినందుకు అతనిపై కూడా దాడి చేశారు మార్వాడి అగైత్యాలు ఎక్కువ అవుతున్నాయి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం ప్రవీణ్ కుమార్,డి బి ఎస్ యు చిన్నయ్య, స్వేరో పొన్నయ డి.కృష్ణ రాజు మోహన్ సాయిలు గోవిందు చందు తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ల పేరుతో మత్స్య కారులకు మళ్లీ అన్యాయమే



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 17:** టెండర్ల పేరుతో మత్స్యకారులకు మరోసారి అన్యాయమే జరుగుతుందనీ, సొసైటీ అకౌంట్లో నగదు జమ చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు ఆదివారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత చేప. రొయ్య పిల్లల పంపిణీ కోసం మత్స్య శాఖ ఫెడరేషన్ ఈ ఏడాది రూ.122 కోట్ల బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఉచిత చేప రొయ్య పిల్లలను టెండర్లు పంపిణీ కాకుండా ప్రతి సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ విధానాల మాదిరిగానే టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లకు ఇస్తే అవినీతికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పుడు మరో మార్గంలో దళారీ వ్యవస్థను తీసుకొస్తున్నారనీ ఇది దొంగకు తాళం చేతులు ఇచ్చే విధంగా ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మత్స్య సొసైటీలకు జరిగిన పంపిణీలో కేవలం 30 శాతం మాత్రమే క్రింది స్థాయిలో గ్రౌండ్ అయిందనీ 70 శాతం అవినీతి జరిగిందన్నారు ఆ విధానాన్ని విమర్శిస్తూనే పాత ఒరవడిలో కొనసాగటం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. మత్స్యకారులు నేరుగా వృత్తిలో ఉపాధి పొందేందుకు. నేరుగా సొసైటీ ఖాతాలో నగదు జమ చేయడం వల్ల 100 శాతం మత్స్య సొసైటీలు లబ్ది పొందుతాయని తెలిపారు. కేటాయించిన పూర్తి బడ్జెట్ ను ప్రతీ మత్స్య సొసైటీ పరిధిలో ఉన్న జలవనరులకు సరిపడేంత చేప, రొయ్య పిల్లలకు అయ్యే ఖర్చును మత్స్యకారుల సొసైటీల అకౌంట్లలో నగదు జమ చేయాలని ఆయన తెలిపారు.

## బ్రిడ్జిల నిర్మాణంపై ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి

- బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్



**నాగర్ కర్నూల్ : టౌన్ - ఆగస్ట్ 17 ప్రజాజ్యోతి** భారీగా కురుస్తున్న వర్షాలకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలనుండి జిల్లా కేంద్రానికి రాకపోకలకు ఆగిపోడడంతో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి స్పందిస్తూ గుడిపల్లి, తిర్మలాపూర్లను సందర్శించి అక్కడి సమస్యలపై స్పందించడంతోపాటు,నాగనూల్ చెరువు అలుగు బ్రిడ్జి,చర్ల తిర్మలాపూర్ బ్రిడ్జిని నిర్మిస్తామని హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని బి.ఎమ్.పి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ అన్నారు. ఆదివారం తాడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కేసరి సముద్రంపై ఎండబెట్ల దగ్గర నూతన బ్రిడ్జిని నిర్మిస్తామని భూమి పూజ కూడా చేశారు కాని ఇప్పటి వరకు బ్రిడ్జి నిర్మాణం చేయలేదని,ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇట్టి బ్రిడ్జి నిర్మాణంపై ఎమ్మెల్యే స్పందించలేదని అన్నారు. ఇట్టి బ్రిడ్జిల నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని,నాగనూల్ అలుగు,కేసరి సముద్రం అలుగు,తిర్మలాపూర్ బ్రిడ్జీల నిర్మాణంతో పాటు గగ్గలపల్లి దగ్గర ఉన్న పాత బ్రిడ్జిని కూడా కొత్తగా నిర్మాణం చేయాలని,గత సంవత్సరంలో ఇచ్చిన హామీల మాదిరిగా కాకుండా ఈ సారైనా నూతన బ్రిడ్జీలు నిర్మాణం చేసి సమస్యలు పరిష్కరించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దె రాములు,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆదిరాల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెళ్లిళ్లకు ఆర్థికసాయం అందజేసిన అభిమన్యు రెడ్డి యువసేన



**రాజాపూర్, ఆగస్టు 17, ప్రజాజ్యోతి** బీ పేదల పెళ్లిళ్లకు గత కొన్ని ఏళ్ల నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్న అభిమన్యు రెడ్డి సేవలు ఎంతో గొప్పవని యువసేన నాయకులు మంచాల రాజు అన్నారు. రాజాపూర్ మండలంలోని చొక్కంపేట గ్రామపంచాయతీకి చెందిన మంచాల శంకరయ్య కూతురు ప్రవళిక వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అభిమన్యు రెడ్డి సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల నరసింహ, లక్ష్మయ్య, బుచ్చిబాబు, శ్రీశైలం, రమేష్, మంచాల సత్తయ్య, లక్ష్మయ్య, ప్రవీణ్, గ్రామస్తులు, యువసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: పోస్టర్ విడుదల




**దేవరకద్ర ఆగస్టు 17 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం ఏఐయుకేఎస్ రాష్ట్ర మొదటి మహాసభలు విజయవంతం కోసం పోస్టర్ విడుదల చేయడం జరిగింది. రైతులకు కనీసం మద్దతు ధర చట్టం ఈరోజుకు అమలు చేయలేదు కనీసం యూరియాను కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సకాలంలో రైతులు అందించడంలో విఫలమయ్యారు రైతు మీద ఉన్న సబ్సిడీలు మొత్తం ఎత్తేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతా ఉన్నది. అందులో భాగంగానే ఈరోజు మూడు నెలల చట్టాలు తీసుకొచ్చింది కరెంటును ప్రైవేటుపరం చేస్తా ఉన్నది దీనిపట్ల రైతులు కూలీలు దేశం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దీని విషయం కోసమే రాష్ట్ర మహాసభలు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో 25, 26న నిర్వహించడం జరుగుతోంది,ఈ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎఐయుకేఎస్ అధ్యక్షులు కొండారెడ్డి బాలస్వామి పి రాజు సాంబశివుడు ఆంజనేయులు కే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ శ్రీ స్వయంభు తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కుటుంబ సభ్యులు



**మల్దకల్ ఆగస్టు(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు ఆలయంలోకి స్వాగతంగా పలికి ప్రత్యేక పూజలు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. స్వామి వారి ఆశీస్సులు,ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు మధుసూదనాచార్యులు, రవి ఆచార్యులు ఆశీర్వదించారు. ఎస్ఐకి కుటుంబ సభ్యులకు అరవిందరావు శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, పూజారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ నూతన వాలీబాల్ కమిటీ ఎన్నిక


**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు17:** నారాయణపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మద్దూర్ లో వాలీబాల్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా కల్లాప్ మహేష్, ప్రధాన కార్యదర్శిగా అతిక్, కోశాధికారి గా ఎం రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్లు అనంతసేన, సాయినాథ్, జగదీష్, బాలరాజ్ మద్దూర్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు వీరేష్ గౌడ్, రమేశ్, మహేందర్, రవిపాల్, ఇక్బాల్, రవి మండల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఖాజీపూర్ గ్రామ భూభారతి దరఖాస్తుల పరిష్కారం ఎప్పుడో..?

- రాష్ట్రంలో మొదటగా ఖాజీపూర్ గ్రామంలో భూభారతి కార్యక్రమం ప్రారంభం
- నెలలు గడుస్తున్న పరిష్కారం కానీ భూభారతి దరఖాస్తులు
- ప్రజావాణిలో దరఖాస్తు చేసిన ఇప్పటివరకు సమాధానం లేదు: రైతు శంకరప్ప
- జిల్లా అధికారుల నిర్లక్ష్యమా..? క్రింది స్థాయి అధికారుల నిర్లక్ష్యమా..?
- ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి భూ సమస్యలు తీర్చాలని రైతుల ఆవేదన
- మద్దూర్ మండల భూభారతి దరఖాస్తులు అడిషనల్ కలెక్టర్ నందు పెండింగ్..?




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు17:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం ఎన్నుకోవడం జరిగింది. ఈ మండలంలో మొదటగా ఖాజీపూర్ గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,భూభారతి కార్యక్రమం ప్రారంభించారు. ఈ గ్రామంలో కొందరు భూ సమస్యల పైన భూభారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి దరఖాస్తులను మండల తాసిల్దార్ అధికారులు విచారణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు మాత్రం భూభారతి కి సంబంధించిన దరఖాస్తులను ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి సెక్షన్ లో అధికారులను భూ సమస్యల గురించి అడిగితే వారంలో అయిపోతుంది....! వారంలో అయిపోతుంది.....! అంటున్నారు. కానీ సమస్య మాత్రం తీరడం లేదు. నెలలు గడుస్తున్న భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు తాహశీల్దార్ కార్యాలయం చుట్టూ మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వీటి యొక్క దరఖాస్తు ఆర్డీవో మరియు అడిషనల్ కలెక్టర్ దగ్గర పెండింగ్లో ఉన్నాయి. దయచేసి జిల్లాహా కలెక్టర్ వెంటనే స్పందించి మా భూ సమస్యని పరిష్కరించాలని మద్దూరు మండల రైతులు కోరుతున్నారు.

## ప్రజలకు కనిపించని ఆసుపత్రి



**దేవరకద్ర ఆగస్టు 17 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎక్కడ ఉన్నదని గ్రామాలకు చెందిన ప్రజలు అడుగుతున్నారు. ఎందుకోసం అంటే ప్రభుత్వ ఆసుపత్రి ముందలి భాగంలో మొత్తం చెట్లతో కమ్ముకున్నది. అసలు ప్రభుత్వ ఆసుపత్రి కనిపించదు. ఆస్పత్రి ముందరి భాగంలో మొత్తము చెట్లను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరూ పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. అలాగే అక్కడ కరెంట్ తీగల పైన కూడా చెట్ల కొమ్మలు పడడంతో కరెంటు సమస్య కూడా ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు శ్రద్ధ తీసుకొని ఆస్పత్రి ముందరి భాగంలో ఉన్న మొత్తం చెట్లను తొలగించి ప్రజలకు ఆసుపత్రి కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహం ఆవిష్కరణ



**దేవరకద్ర ఆగస్టు 17 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో రిటైర్డ్ ఆర్మీ బాలాజీ నివాస గృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి అర్చకుడు నాగభూషణం భక్తితో అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరణ చేశారు. శనివారం ఆదివారం రెండు రోజులపాటు గోపాలకృష్ణకి పూజలు చేశారు. తదుపరి మహిళలు కుటుంబ సభ్యులు గోపాల కృష్ణునికి భక్తితో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ దంపతులు నవీన్ దంపతులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా బిజెపి కార్యదర్శిగా

## సంఘాల రవీందర్ రెడ్డి నియమకం

**దేవరకద్ర ఆగస్టు 17 ప్రజాజ్యోతి** నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని రేకులం పల్లి గ్రామానికి చెందిన సంఘాల



రవీందర్ రెడ్డిని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు జిల్లా బిజెపి కార్యదర్శిగా నియమించడం జరిగింది. అందుకు సంఘాల రవీందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షునికి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పాలమూరు పార్లమెంటు బిజెపి కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డికి నియోజకవర్గం బిజెపి ఇంచార్జి కొండ ప్రశాంత్ రెడ్డికి, ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కోసం తన నిరంతరంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అడ్డాకుల. ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బారు యాదవ్ కుమారుని వివాహ వేడుకలలో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శిహా గంగుల విజయ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, నాయకులు దశరథ రెడ్డి, వేగనాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్‌లో సందర్శకుల తాకిడి



**దేవరకద్ర ఆగస్టు 17 ప్రజాజ్యోతి** ఉమ్మడి జిల్లాలో మధ్యతరహ భారీ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద గేట్లు తెరవడంతో ఆదివారము సందర్శకుల తాకిడి పెరిగింది. గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకు పెరుగుతూ ఉన్నది. ఆదివారం సెలవు కావడంతో యువకులు పిల్లలు మహిళలు కోయిల్ సాగర్ సందర్శనకు వెళ్లారు. అక్కడ యువకులు డ్యామ్ కింద కేరింతలు పెడుతూ డాన్సులు చేస్తూ స్నానాలుచేశారు. ప్రాజెక్టుకు సందర్శకులు తాకిడిపెరగడంతో సమీపంలో ఉన్న హెూటల్ గిరాకీలు మరింత పెరిగాయి.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాంగిరి మాటలు మానుకో

– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కర్ణాకర్



**భీమదేవరపల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో దళిత ఉద్యమాలను వంచించి దొరల గడిల దగ్గర కాపలా కుక్కలాగా చేరి దొర ఏది ఆదేశిస్తే అది మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పచ్చునూరి కరుణాకర్ హెచ్చరించారు. ఆదివారం కర్ణాకర్ విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ బీఎస్పీ మాజీ రాష్ట్ర నాయకునిగా గత కెసిఆర్ ప్రభుత్వ పాలనలోని పేపర్ లీకేజీ, ఫోన్ టాపిక్ తదితర అంశాలపై గతంలో మాట్లాడిన మాటలకు,ఇప్పుడు మాట్లాడుతున్న మాటలకు తేడా గమనించుకోవాలని అన్నారు. ఐపిఎస్ ఆఫీసర్గా తీసుకున్న ప్రవీణ్ కుమార్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలలో ఉన్న గౌరవాన్ని తగ్గించుకోవద్దని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు వర్క్ కాంగ్రెస్ బిజెపిలో బాంబులు పెట్టి కూల్చారని ఆరోపణలు చేస్తున్న ఎన్నికల ముందు ఈ విషయం తెలియదా, తెలిస్తే ఎందుకు దాచిపెట్టారని అన్నారు. బిస్కెట్లకు ఆశపడి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇటువంటి వ్యాఖ్యలకు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. బహుజన నాయకుడిగా రాజకీయ ప్రవేశం చేసి ఏనుగు మీద ప్రగతిభవన్లోకి ఈరోజు దొర గడీల ముందు కాపలా కాస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## టీపీసీసీ ఎస్సీ విభాగం మీటింగ్‌లో పాల్గొన్న రాజభద్రయ్య



**హసన్ పర్తి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ విభాగం కార్యనిర్వాహక కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. టీపీసీసీ అధ్యక్షులు నాగరిగారి ప్రీతం అధ్యక్షతన జరిగిన సమావేశానికి టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య హాజరయ్యారు.సమావేశంలో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అనుసరించాల్సిన విధి విధానాల గూర్చి వివరించారు.అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని చూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్ బాబు, భూపాలపల్లి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దండు రమేష్, వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు తూళ్ల రవి, హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్, జల్లపల్లి నరేందర్, బొడ్డు అనిల్, అర్షం అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర నేటి బహుజనులందరికి స్ఫూర్తిదాయకం



**చెన్నారావుపేట ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామానికి చెందిన కల్లేపు ప్రణీత్ గౌడ్ బహుజనులందరికీ బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అధికారికంగా నిర్వహించే పాపన్న జయంతి సందర్భంగా బహుజనులందరూ ఆయన చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: మొట్టమొదటి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పూర్వం వరంగల్ జిల్లా ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో 18 ఆగస్టు 1650లో జన్మించిన పాపన్న.తన చిన్నతనంలోనే తండ్రి ధర్మన్న గౌడ్ మరణించగా తల్లి సర్వమ్మ కోరిక మేరకు కల్లుగీత వృత్తిని కొనసాగిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయాలను గమనించేవాడు.తురుష్క సైనికులు రైతుల నుండి భూమి పనులు, కల్లుగీత కార్మికుల నుండి చెట్టు పన్నులను వసూలు చేస్తూ ప్రజలను పీడిస్తున్న సమయంలో దోపిడి వ్యవస్థకు కల్లు గీసే కత్తిని ఖడ్గంగా మార్చి తురుష్క సైనికులపై తిరగబడి దోపిడీ చేసిన ధనాన్ని తిరిగి ప్రజలకు పంచిన ఘనత ఆయనదని, వివిధ కులాల మిత్రులతో కలిసి గెరిల్ల సైన్యాన్ని స్థాపించి తురుష్క, భూస్వాముల, జమీందారులు, జాగిదారులను ఎదిరించి వారి సంపదను పేద ప్రజలకు పంచుతూ, అభివృద్ధి పనులు చేస్తూ, బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేశాడని, పోరాటాలు చేసి గోల్కొండ కోటపై బహుజన జండా ఎగరవేసిన తొలి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.కుల మత వర్గ బేధాలు లేకుండా బహుజనులంతా ఏకమై తమ హక్కుల కోసం పోరాడి నాయకుడిగా ఎదగాలని కోరిన వ్యక్తి పాపన్న గౌడ్. నేడు ఆయన చరిత్రను స్మరిస్తూ భవిష్యత్ తరాలకు ఆయన చరిత్రను తెలిపి, ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజనులంతా రాజ్యాధికారం కోసం పోరాడాలని కోరారు.

## బిక్కోజినాయక్ తండాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..

– ముఖ్య అతిథిగా గుగులోత్ వీరమ్మ



**సంగెం, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని భీక్కొజినాయక్ తండ గ్రామపంచాయతీలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ వార్డు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూగులోతు వీరమ్మ పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గూగులోతు లక్ష్మణ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గూగులోతు రమేష్, భూక్యా రాజు, బానోతు కిషన్,సఫావట్ అనిల్, బాలు, సర్దార్, రవి, బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.



## వల్లభాపూర్ గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో
- అంగరంగ వైభవంగా శ్రీకృష్ణుని పురవీధుల గుండా ఊరు ఎరిగింపు కార్యక్రమం విజయవంతం

**ఎల్కతుర్తి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ పశుపతినాథ్ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించి శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున శ్రీకృష్ణ ప్రతిమను కొలువు తీర్చి మరుసటి రోజు శ్రీకృష్ణ భగవాన్ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం అనగా ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పురవీధుల గుండా శ్రీకృష్ణుని పల్లకిలో ఊరేగింపు చేసుకుంటూ భక్తులు ఆటపాటలతో కోలాటాలతో సన్నాయిలతో భగవద్గీత శ్లోక నినాదాలతో జయ జయ ధ్యానాల మధ్య ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఆయన



మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు భగవద్గీత వాటి అనుబంధ 101 గ్రంథాలను రచించారు ముఖ్యంగా భగవద్గీతలో 16, 17, శ్లోకం పురుషోత్తమ ప్రాప్తి యోగంలో క్షర అక్షర పురుషోత్తమ అను ముగ్గురు పురుషుల గురించి చెప్పిన విషయాన్ని జీవాత్మ ఆత్మ పరమాత్మ గా వారి విశిష్టతను తెలియచేసి దేవుడే మనిషిగా జన్మిస్తే భగవంతుడు అని అంటాము, అ భగవంతుడే శ్రీ కృష్ణ పరమాత్మను దైవంగా ఆరాధించాలని ఊరిలోని వారందరికీ తెలియ పరచుటకు ఈ ఊరేగింపు చేస్తున్నామని త్రైత సిద్ధాంతం ఉత్సవ కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి.



సభ్యులు శివ నారాయణ సింగ్, వెంకట్, కీర్తన, సాకేత్, రేవతి, కల్పన, రాణి, శ్రీలత, స్రవంతి, అనూష, దివిజ, క్షేత్రజ్ఞ, మోక్షజ్ఞ, ఋషి, భవిజ్ఞ, సంతోష్, రిపోర్టర్ సతీష్ చారి, శివాలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి సభ్యులు రామారావు, లక్ష్మణరావు రత్నాకర్ రావు, యాదగిరి, నవీన్, అనంత రాములు, చక్రపాణి, మహేందర్ గణేష్, కుమార్ భక్తులు గ్రామస్తులు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్





**మరిపెడ,ఆగస్టు17(ప్రజాజ్యోతి) :** గత రెండు రోజుల నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడ్జెర్ల చెరువు మరియు పురుషోత్తమ గూడెం బ్రిడ్జి ని సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ పోలీస్ అధికారులకు,ప్రజలకు తగు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు,చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అనవసర ప్రయాణాలు చేయవద్దు అని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు,స్థానిక పోలీసులకు, సమాచారం ఆందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీనపడకుండా వాహనాల రాకపోకలను నిషేధిం చడం జరిగిందని సూచించామని తెలిపారు.అలాగే రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ, ప్రజలు కూడా గ్రామాలలో, పట్టణాలలో పాత ఇళ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. అలాగే ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ వాగులు,వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకు నేందుకు బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులనుఆదేశించిచారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం,వరద పరిస్థితుల్లోఈ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు,బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,వాగులు,కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు.వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా,జాగ్రత్తలు పాటించాలనిసూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు.ఈ సందర్భనలో ఎస్పీ వెంట సీఐ రాజ్ కుమార్,ఎస్ఐ సతీష్ సిబ్బంది ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

సౌడ రమేష్, రాష్ట్ర నాయకులు చౌదరిపల్లి సతీష్



**లింగాల ఘణపురం, ఆగస్టు,17 (ప్రజాజ్యోతి) :** మండలంలో నీ మాణిక్యపురం గ్రామానికి చెందిన రాగం సువర్ణ సత్యనారాయణ యాదవ్ కూతురు శ్రావణి వివాహం అనిల్ కుమార్ యాదవ్ తో ఆదివారం జనగామ పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరుగగా జనగామ జిల్లా భాజపా అధ్యక్షులు సౌడ రమేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్ పల్లి సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు ఎల్లయ్య, శివ, జగదీష్, కొమురయ్య, చౌదరపల్లి భాస్కర్, మార్పు శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, చౌదరిపల్లి మహేందర్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపార్క్ వద్ద జరిగే సత్యగ్రహ దీక్షను విజయవంతం చేయండి

- తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్
- సత్యగ్రహ దీక్ష వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన బీసీ నాయకులు

**సంగెం,ఆగస్టు17(ప్రజాజ్యోతి) :** జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో 25న ఇంద్ర పార్క్ వద్ద జరగబోయే 42 శాతం రిజర్వేషన్ల అమలు లక్ష్యంగా చేసే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ కోరారు.ఈ సందర్భంగా భరత్..మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ లపై రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి అధికారాలు వినియోగించుకోకుండా, కేంద్రంపై నెట్టి తప్పించుకునే మార్గాలు చూస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చిందని,సుప్రీం కోర్టులో మాండమస్ పిటిషన్ వేయాలని అన్నారు.42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసే భాధ్యత విస్మరించొద్దని అన్నారు. అన్ని పార్టీల మద్దతుతో ప్రత్యామ్నాయ మార్గాలు వెతికి 42 శాతం రిజర్వేషన్ సాదించాలన్నారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుబాటు యుద్ధం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చిత్తారి



రజిత సంజీవ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పాల రంజిత్ కుమార్, గుడికందుల వీరేశం,బీసీ నాయకులు వేముల శ్రీకాంత్, నారాయణ, బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తురాయి రజిని,వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ ఉప్పల శ్రీవిద్య,మహిళా ప్రధాన కార్యదర్శి కుళ్ళ సుజాత,జిల్లా ఉపధ్యాక్షరాలు పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## 18 సం.లలోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పక వేయించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్ సిటీ, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** ఒక సంవత్సరం వయసు నుంచి 18 సంవత్సరాల వయసు లోపు గల బాల బాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పక వేయించాలని జిల్లా వైద్యశాఖ ఆరోగ్యాధికారి డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. ఆదివారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము గురించి మాట్లాడుతూ ఆగస్ట్ 11న మొదటి దఫాలో ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోని బాల బాలికలకు మాప్ అప్ డే (తిరిగి) ఆగస్ట్18న అందజేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు,



స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరినారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎన్జీవోస్ మొదలగు వారు ప్రజలలో అవగాహన కల్పించి కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. కేంద్రాలకు సంబంధించిన మెడిసిన్స్, ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినదని అన్నారు. ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఒకవేళ వచ్చినా వెంటనే సంబంధిత వైద్యాధికారి సిబ్బంది ద్వారా సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమమును డిఐఓ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షిస్తారని తెలిపారు. మండలాల వారీగా డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ రవీందర్, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్ మానిటరింగ్ చేస్తారని తెలిపారు.

## కార్మికనాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి



**తొర్రూరు, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) :** నమ్మిన సిద్ధాం తం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని సిపిఐ పార్టీ మం డల కార్యదర్శి బందు మహేం దర్ తెలిపారు. కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్ ముందు కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి బంధు మహేందర్, ముద్దం విక్రమ్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అంచలంచలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీలో శిఖరానికి చేరువయ్యారు పార్టీ పట్ల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియో జకవర్గంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు. అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను, ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, పసుల యాకయ్య, ఎల్లయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, అనీల్ ,రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి

**తొర్రూరు, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి):** నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో



నిర్వహించారు. అనంతరం గోశాల షెడ్డు నిర్మాణానికి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గం లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు. అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను,ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి అభిమానులు ఓమ బిక్షపతి, గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, ఎల్లయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి



**రాయపర్తి ఆగస్టు 17 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కొండూరు గ్రామ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్ మేనకోడలు ఆద్య – అవినాష్ ల వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ కార్యదర్శి నేరెళ్ల మహేష్, గొల్లపల్లి ఉపేందర్, యూత్ నాయకులు పూస కుమార్, ఉబ్బని ప్రసాద్, డోలి సారంగం, రాజేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్‌కి సూర్యాపేట జిల్లా యువకుడు ఎంపిక

చింతలపాలెం, మేళ్లచెరువు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి): సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్%-%2025 పోటీల్లో సూర్యాపేట జిల్లా యువకుడు చోటు దక్కించుకున్నాడు. మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన రాగుల నరేష్ యాదవ్ అక్టోబర్ 8 నుంచి 18 వరకు అమెరికాలో జరగనున్న ఈ పోటీల్లో భారత జట్టులో భాగమవుతున్నాడు. జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ప్రదర్శన ఆధారంగా పారా ఒలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా రాగుల నరేష్ ను అధికారికంగా ఎంపిక లేఖ జారీ చేసింది. 2014లో చైనాలో జరిగిన వరల్డ్ పారా బీచ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని భారత జట్టును రెండో స్థానంలో నిలిపిన నరేష్ ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ పతకాలను సాధించాడు. మన తెలంగాణ యువకుడు ప్రపంచ వేదికపైకి వెళ్తుండటం గర్వకారణమని క్రీడా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, పలువురు క్రీడాకారులు అభినందిస్తున్నారు.



## పటేల్ గూడెం గ్రామంలో నూతన కుమ్మరి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

ఆలేరు, ఆగష్టు 17(ప్రజా జ్యోతి): ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు.



ఆ సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో–కన్వీనర్ ఓరుగంటి గోపాల్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి ఆలేరు మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్, కో–కన్వీనర్ జీవిలికపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరైనా వారి సమక్షంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా తాదూరి గణేష్, ఉపాధ్యక్షుడు తాదూరి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి: తాదూరి సంపత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, మన కుమ్మరి సంఘం బలంగా ఎదగాలంటే ఐక్యత అవసరం. మన సంప్రదాయాలు, వృత్తులు మన గౌరవానికి ప్రతీకలు. వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. కొత్తగా ఏర్పడిన ఈ కమిటీ మన సంఘానికి దిశానిర్దేశం చేస్తూ భవిష్యత్తులో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగాధారి మహేందర్, విజ్జగిరి లక్ష్మీనారాయణ, గంగాధారి శ్రవణ్ కుమార్, గంగాదారి కిరణ్ కుమార్, తాదూరి భల భూచయ్య, తాదూరి బాల్ నర్సయ్య, తాదూరి రాములు, తాదూరి చంద్రశేఖర్, తాదూరి బాలరాజు, తాదూరి మధు, తాదూరి రాజశేఖర్, తాదూరి నాగరాజు, తాదూరి భానుచెందర్, నాగయ్యపల్లి ప్రసాద్, నాగయ్యపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బోనాలు

వలిగొండ ఆగస్టు 17( ప్రజా జ్యోతి ): వలిగొండ పట్టణ కేంద్రంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప – కామరాతి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు



చప్పుళ్ళు, డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో యువకులు ఉత్సాహంతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో తెచ్చిన నైవేద్యాన్ని తమ ఇష్టదైవాలకు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ లింగయ్య, ఎమ్మె, లక్ష్మయ్య,కంకల కిష్టయ్య,ఎమ్మె మల్లేశం, జూకంటి ముత్యాలు, రావుల చంద్రమౌళి, ఎమ్మె లింగస్వామి, చిర్ర చందు, కుందారపు మల్లయ్య, జాలవలి భాష, ఎమ్మె శేఖర్, కౌడే వెంకటేశం, కృష్ణ, రేగు మల్లికార్జున్, ముద్దం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయిగూడెం యువకుడికి జాతీయ సోషల్ సామ్రాట్ అవార్డు

ఆలేరు, ఆగస్టు 17(ప్రజా జ్యోతి): ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త గంగాధరి సుధీర్ కుమార్ కు జాతీయ సోషల్ సామ్రాట్ పురస్కారం లభించింది. సమాజానికి అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఆయనకు ప్రదానం చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతి ఆదివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి, సీనియర్ నటుడు బాబు మోహన్, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం చేతుల మీదుగా సుధీర్ కుమార్‌కు శాలువాతో సన్మానం చేసి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నాకు ఈ అవార్డు లభించింది. ఇది నాకు మరింత ఉత్తేజాన్ని కలిగించింది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రజల సహకారం కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. శ్రీనివాసరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేర్మట నుండి బంగారిగడ్డకు పోయే రహదారిని బీటి రోడ్డుగా మార్చాలి

### సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ

చండూరు ఆగస్టు 17(ప్రజా జ్యోతి) నేర్మట నుండి బంగారిగడ్డకు పోయే రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. ఆదివారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా సిపిఎం సర్వే బృందంనేర్మట నుండి బంగారిగడ్డకు పోయే రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రహదారి వెంట నడవాలంటే ప్రజలకు, రైతులకు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే ఈ రోడ్డు బురద మయంగా మారుతుందని, రైతులు వ్యవసాయ భూముల దగ్గరికి వెళ్లాలంటే ఎప్పుడూ ఏమవుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఈ గ్రామంలో కొన్ని సిసి రోడ్లు వేసిన కూడా ఆ రోడ్లు గుంతల మయంగా మారాయని, అదేవిధంగా మురికి కాల్వలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ గ్రాములో ప్రధాన రహదారి వెంట కుక్కలు సైర్య విహారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఈ గ్రామం నుండి పుల్లెంల, లెంకలపల్లి, గొల్లగూడెం, బంగారుగడ్డ రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు. ఈ గ్రామానికి గతంలో ఆర్టీసీ వారు ఉదయం 7 గంటలకు నల్లగొండకు పోయే విధంగా, మళ్లీ సాయంత్రం ఏడు గంటలకు ఈ గ్రామానికి విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించారు, కానీ అనివార్య కారణాల వలన ఆర్టీసీ బస్సును బంద్ చేయడంతో విద్యార్థులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నారపాక శంకర్, ఈరటి వెంకటయ్య,బల్లెం స్వామి, బొమ్మరగోని యాదయ్య, కొత్తపల్లి వెంకన్న, గ్రామ ప్రజలు బొడ్డుపల్లి నరసింహ, బొడ్డుపల్లి లింగయ్య, బండమీది లక్ష్మయ్య, వట్టిపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

నాంపల్లి, ఆగస్టు ,17(ప్రజా జ్యోతి) :మండల కేంద్రంలోని సిపిఐఎం మండల కమిటీ సమావేశం కామ్రేడ్ వాషిపాక ముత్తిలింగం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం ఇంటింటికి తిరుగుతూ గ్రామాలలో ఉన్న సమస్యలు తెలుసుకొని,వాటి పరిష్కారం కోసం పోరాడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు అన్ని గ్రామాల్లో పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటం చేయాలని యువత మహిళలు ముందు బాగాన నిలిచి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. వర్షాకాలం కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారి గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రబలి ప్రమాదంగా ఉంది. కాబట్టి ముందు జాగ్రత్తగా ఆయా గ్రామ కార్యదర్శులు, గ్రామీణ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యలు పూర్తి




వైద్య అధికారులు క్యాంపులు పెట్టి అవగాహన కల్పించి, జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో సిపిఎం ఆయా శాఖల్లో పోటీ చేస్తుందని అన్నారు గతంలో ఇంటి స్థలాల కోసం పోరాటం చేసిన గట్ల మల్లేపల్లి మేళ్లపై గ్రామాల్లో లేఅవుట్ తీసి తక్షణమే ఇంద్రిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని చేయాలని, లక్ష్మాణాపురం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి త్వరితగతిన రిజర్వాయర్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, నాంపల్లి రమణ, పల్లెటి వెంకటయ్య, గడ్డం గురుమూర్తి, కొమ్ము ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యంగ్ డైనమిక్ లీడర్ వడ్డే భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు వినాయక గార్డెన్ గార్డెన్ లో ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



నాయకులు శంకరయ్య వడ్డే భూపాల్ రెడ్డికి జ్ఞాపకార్థంగా ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, కొండపాక గూడెం గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, తిరుగుడు నాగేష్, మారం కొండ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంచే అరుదైన గౌరవాన్ని అందుకున్న మొల్కపురి శ్రీకాంత్ గౌడ్

నాగారం ఆగస్టు 17 ప్రజా జ్యోతి. మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని అందించింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఆగస్టు 18న వర్ధంతిని ఏప్రిల్ 2న ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవాల కమిటి కన్వీనర్ గా మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మండల అక్షిత ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇచ్చిన ఈ అరుదైన గౌరవాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా పూర్తి చేస్తానని తెలిపారు.



## అర్హులైన పేదలకు నివేశాన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలి

ఆలేరు, ఆగస్టు 17(ప్రజా జ్యోతి): అర్హులైన పేదవారికి నివేషణ స్థలాలు




ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కమిటీ సమావేశం మాటూరు జానమ్మ అధ్యక్షతన ఆలేరు పట్టణములోని మండల పార్టీ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు రెండో విడతలో మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబరు 8లో ఖాళీగా ఉన్న మూడు ఎకరాల భూమిని పేదలకు పంచాలని కోరారు. ఇప్పటికీ భూ ఆక్రమణ పోరాటాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పేదల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పేదల పక్షాన నిలబడి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు తెడ్డు ఆంజనేయులు, పోతు ప్రవీణ్, గొట్టిపాముల శ్రీనివాసరాజ్, జంగసరల, పొన్నబోయిన రవి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం..

- యదేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు మరియు అబార్షన్లు
- గ్రామీణ ప్రాంతాల్లో కోరలు చాచుతున్న లింగ నిర్ధారణ మరియు అక్రమ గర్భ విచ్ఛిత్తి
- ఆర్ ఎం పి లదే లింగ నిర్ధారణ లో ముఖ్య కీలక పాత్ర
- పరారీలో నిందితుడు ఆర్ ఎం పి - శ్రీనివాస్
- గత కొన్నేళ్లుగా గుట్టుగా అక్రమ గర్భ విచ్ఛిత్తి చేస్తునట్టు స్థానికుల సమాచారం
- ఇంకా కొంత మంది ఆర్ ఎం పి ల హస్తం ఉన్నట్టు సమాచారం
- సెంటర్ ను సీజ్ చేసిన పోలీసులు

వైద్యుడు /ఆర్ ఎం పి శ్రీనివాస్ నిర్వహిస్తున్న అక్రమ ఆసుపత్రి పైన విస్తుపోయే నిజాలు వెలుగు పాటు గర్భ విచ్చిత్తి ని అక్రమంగా కొన్ని సంవత్సరాలనుండి ప్రోత్సహిస్తునట్టు స్థానికుల నుండి సమాచారం



తుంగతుర్తి, ఆగస్టు 17(ప్రజాజ్యోతి): తుంగతుర్తి లో ఆర్ ఎం పి చికిత్స వికటించి 26 సంవత్సరాల గర్భిణీ మృతి పై స్పందించిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం సుమోటో గా స్వీకరించింది. ఆదివారం తుంగతుర్తి కి చేరుకున్న విచారణ బృందం అధికారి మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డా: గుండగాని శ్రీనివాస్, డా: విష్ణు ల బృందం గర్భిణీకి చికిత్స చేసిన నకిలీ తీశారు. సదరు ఆర్ ఎం పి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలు గా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా సాయి బాలాజీ ఆసుపత్రి నిర్వహించడం తో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు గుట్టు చప్పుడు కాకుండా తనతోటి ఆర్ ఎం పి లు కొందరి తో కలిసి ఒక మాఫియా లాగ తయారై లింగ నిర్ధారణ పరీక్షలు తో సేకరించారు. నిందితుడు ఆర్ ఎం పి శ్రీనివాస్ పోలీసులు వెతికే పనిలో ఉన్నారని ఇంకా ఎంత మందికి అబార్షన్లు చేసింది, ఎంత మంది ఇతర ఆర్ ఎం పి ల పాత్ర ఇందులో వుంది అనేది విచారణ లో తేలనుందని డా జి. శ్రీనివాస్ తెలిపారు. గతంలో కూడా ఈ అక్రమ దందాపై స్థానికులు కొందరు జిల్లా వైద్యధికారికీ సమాచారం ఇచ్చిన కూడా ఎటువంటి చర్యలుతీసుకోలేదని, అప్పుడు సరైన చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు ఒక నిండు గర్భిణీ మృతి చెంది ఉండక పోవు అని తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ డా జి. శ్రీనివాస్ కు స్థానికులు మొరపెట్టుకున్నారు. ప్రస్తుత సూర్యాపేట జిల్లా వైద్యధికారి



డా: చంద్రశేఖర్ ని ఫోన్ లో సంప్రదించగా గతంలోని ఫిర్యాధులు తన దృష్టికి రాలేదని ఇటీవలే ఇంచార్జి గా నియమితులు అయి వచ్చానని ఇటువంటి అక్రమ గర్భ విచ్ఛిత్తి గాని, ఇంజెక్షన్స్ వేయడం, ఆపరేషన్ లు వంటి చికిత్సలు నిర్వహించే ఆర్ ఎం పి లపై తప్ప




కుండ చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సదరు ఆర్ ఎం పి శ్రీనివాస్ పై ఎన్ ఎం సి చట్ట ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# లైసెన్స్ లేకుండా రోడ్లపైకి వస్తే జరిమానా తప్పదు: ఏస్ఐ రాఘవేంద్ర



**బాన్సువాడ ఆర్ సి : ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా, నసురుల్లాబాద్ మండల కేంద్రంలో వాహనదారులు వాహనపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ, పోలీసులకు చిక్కితే జరిమానా తప్పదని నసురుల్లాబాద్ ఏస్సై రాఘవేంద్ర హెచ్చరించారు, (ఆదివారం) రోజున నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద పోలీసు సిబ్బందితో కలిసి ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు,ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు చేసి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు, అదేవిధంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా తల్లిదండ్రులపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన సమయంలో విధించిన చలాన్ ను ఎప్పటికప్పుడు చెల్లించాలని పోలీస్ శాఖ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమాలకు లోబడి వాహనాలను నడపాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా లాబానా శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకలు





**గాంధారి ఆగష్టు 17(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. లాబానా తండాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నేరల్ తాండ, నాగ్లూర్ తాండ, దుబ్బా తాండ, చేద్మల్ తాండ, బీర్మల్ తాండ, గొల్లడి తాండ, తిప్పరం తాండ, గుర్జల్ తాండ, కాయితీ తాండ, కొండాపూర్ తాండ, సిద్దాపూర్ తాండతో పాటు ఇతర లాబానా తండాలలో ఈ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా లాబానా సమాజ్ నాయకుల మాట్లాడుతూ.. ఈ పండుగ ఎంతో పవిత్రమైనది. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందడానికి పగలంతా ఉపవాసం ఉంటారు. సాయంత్రం అందరినీ ఆహ్వానించి, దేవునికి భజనలు మరియు హారతి పాటలు పాడతారు. అనంతరం వచ్చిన భక్తులకు హారతి ఇస్తారు. ఈ వేడుకలో భాగంగా ప్రత్యేకంగా నెయ్యితో చేసిన 'మాల్ పూయా' అనే తీపి పదార్థాన్ని దేవునికి అగ్నిహోమం ద్వారా సమర్పిస్తారు. ఆ తర్వాత, బంధుమిత్రులను, చుట్టాలను ఆహ్వానించి అన్నదానం చేస్తారు. ప్రతి సంవత్సరం ఈ పండుగను కృష్ణాష్టమి పండుగ మరుసటి రోజున జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.

# ఎమ్మెల్యే కృషితోనే బంజారా అభివృద్ధి

– కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా సదర్ నాయక్ రాజు నాయక్ వెల్లడి



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 17** నిజామాబాద్ రూరల్ ఇందల్వాయి మండల కేంద్రం లో బంజారా సోదరుల సంక్షేమం కోసం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఎనలేని కృషి చేస్తున్నాడని బంజారా సంఘం సదర్నాయక్ రాజు నాయక్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దేవుడు జగదంబ మాత ఆలయాన్ని నిర్మించేందుకు మండల కేంద్రంలో భూమి కొనుగోలు చేయగా ఆర్టి స్థలం మాదేనని ముస్లింకు చెందిన కొందరు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసింది. కానీ గతంలో సర్వే నెంబర్ 787 లో సేవాలాల్ మహారాజ్ జయంతిని. దసరా ఉత్సవాలను బంజారా సోదరులు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. అట్టి స్థలంలోనే తీజ్ పండుగను నిర్వహించడానికి బంజారా సోదరులు ప్రయత్నాలు చేస్తుండగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా టెర్రరిస్టులను అరెస్ట్ చేసిన మాదిరిగా తమను అరెస్టు చేసి అవమాన పరచగా గిరిజన సమాజం ఒకటై పోలీసులతో వాగ్వాదానికి దిగిన మాట వాస్తవమేనని ఆయన అన్నారు. ఈ సంఘటనలో కొందరు ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని అనుచిత వ్యాఖ్యలు చేసి తమ పార్టీ పై నిందలు వేయడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు. బంజారా సంఘం జిల్లా సదర్నాయక్ రాజు నాయక్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తాము చింతిస్తున్నామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పోలీసుల చర్యను తప్పు పట్టడానికి మాత్రమే ఏకంకై పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు తుకారా%శీ% నాయక్. మోతిలాల్ నాయక్. మూడవత్ నారాయణ. కుమార్ నాయక్. రవీందర్ నాయక్. బాబురావు. వసంతరావు. అంబర్ సింగ్ నాయక్. సుధాకర్ నాయక్. ముంబై మోతి రామ్ నాయక్, శ్రీను నాయక్, వసంతరావు నాయక్, కుమార్, అనిల్ నాయక్, అంబర్ సింగ్ నాయక్, సుధాకర్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు
# ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వేడుకలు

– డబుల్ బెడ్ రూమ్ బాధితుడు జెగ్గ గంగాదాసు



**ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఇల్లు పట్టాలు లేక ఆందోళనకు గురవుతున్నారు.దీంతో డబుల్ బెడ్ రూమ్ బాధితుడు జెగ్గ గంగాదాసు మాట్లాడుతూ తమకు ప్రభుత్వ పరంగా ఇళ్ల పట్టాలి ఇచ్చి ఇంటింటికి కరెంటు మీటర్ బాక్సులు,అదనంగా మరో రెండు బోర్లను వేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.అలాగే డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు ఇల్లు నిర్మించి ఇచ్చినప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో తాము ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి స్థానిక నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి స్పందించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని మీడియా ద్వారా కోరారు. స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి దృష్టికి తమ సమస్యలు తీసుకపోవడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు సమస్యలు తీరడం లేదని అన్నారు.కొందరు గ్రామస్తులు,నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను బెదిరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాగే బెదిరింపులు కొనసాగిస్తే వారికి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందన్నారు. కావున డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పైన ఎవరైనా జోలికి వస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం!



**బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి ప్రమోషన్ల కంటే ముందే ఎగ్జామ్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు జరిపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024లో చేపట్టిన డీఎస్సీ నియామకాల్లో స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 100% రిక్రూట్మెంట్ చేయకుండా స్పెషల్ బిఈడి అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న తీరు బాధాకరమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు ఆదివారం కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో నిర్వహించిన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మరియు కేంద్ర ప్రభుత్వం 2016లో తీసుకువచ్చిన వికలాంగుల హక్కుల చట్టం 2016 నిబంధనల మేరకు స్పెషల్ బిఈడి నియామకాలను 100% రిక్రూట్మెంట్ చేయవలసి ఉన్నప్పటికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యంగా వికలాంగుల హక్కుల చట్టం 2016 నిబంధనలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరు బాధాకరమని 2024 డీఎస్సీలో స్పెషల్ బిఈడి చేసిన స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు కేటాయించిన 727 పోస్టుల్లో 30% మాత్రమే రిక్రూట్మెంట్ చేసి 70 శాతం ప్రమోషన్లకు కేటాయించి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని 2024 లో డీఎస్సీ రాసిన స్పెషల్ బీఈడీ అభ్యర్థుల్లో చాలామంది పరీక్షలో సాధించవలసిన అర్హత సాధించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చట్ట విరుద్ధమైన స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 30% రిక్రూట్మెంట్ వల్ల ఉద్యోగ అవకాశాన్ని పొందలేక తీవ్ర మనోవేదనలో కుంగిపోయారని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తను చేసిన చట్ట విరుద్ధమైన 30% రిక్రూట్మెంట్ ప్రక్రియను నిలుపుదల చేసి దేశ అత్యున్నత న్యాయస్థానం వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 నిబంధనల మేరకు 2024 లో డీఎస్సీ ఎగ్జామ్ రాసి మెరిట్ స్కోర్ సాధించిన స్పెషల్ బిఈడి అభ్యర్థులకు 100% రిక్రూట్మెంట్ ప్రాతిపదికన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా స్పెషల్ బీఈడీ అభ్యర్థుల్లో అర్హత సాధించిన వారికి న్యాయం చేయకుండా ప్రమోషన్ల పేరుతో ఉన్న ఉద్యోగ నియామకాలను పూర్తి చేయాలని చూస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్పెషల్ బిఈడి అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన రాకుంటే వేలాది మందితో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు స్పెషల్ బిఈడి అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాక్కుడోతు లాల్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు జాదవ్ పండరి జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ మోహన్ జిల్లా సీనియర్ నాయకుడు గోగుల శేఖర్ రెడ్డి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి జిల్లా నాయకులు ఆకారపు వెంకన్న తలారి సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి పెద్ద చెరువు అలుగు జలకల (పారుతుంది)

– ఇందల్వాయి నుండి రామడుగు ప్రాజెక్టు వరకు వరద నీరు – చెరువు నిండడంతో ఏడు గ్రామాలకు లబ్ధి

**ఇందల్వాయి, ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ పెద్ద చెరువు గత కొన్ని రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో పెద్ద వాగు,చిన్న వాగు వర్షపు నీరుతో నిండుకుండలా పారడంతో అలుగు పొంగిపొర్లుతుంది. దీంతో గ్రామంలో జలకళ సంతరించుకుంది.గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఈసారి ఇందల్వాయి పెద్ద చెరువు తొందరగా నిండినట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు.ఇందల్వాయి గ్రామ పెద్ద చెరువు నిండడం వల్ల ఇందల్వాయి నుండి రామడుగు ప్రాజెక్టు వరకు వరద నీరు వెళుతుందని గ్రామస్తులు తెలిపారు.అలాగే ఏడు గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరానుందని తెలుపుతున్నారు.చెరువు నిండడంతో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు అంటున్నారు.మరో 24 గంటలలో అలుగు ఉధృతంగా పారే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అలుగు పారడంతో గ్రామస్తులు వీక్షించడానికి వెళ్తున్నారు.దీంతో వీక్షించడానికి వెళుతున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# జిల్లాకే ఆదర్శం ఈ గ్రామం



**భిక్కనూరు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని రాగట్లపల్లి గ్రామంలో గత 40 సంవత్సరాల నుంచి ఒక్క పోలీస్ కేసు కూడా నమోదు కాలేదని, కామారెడ్డి జిల్లాకే ఈ గ్రామం ఆదర్శమని,79వ స్వతంత్ర వేడుకలను పురస్కరించుకొని, కామారెడ్డి జిల్లా న్యాయాధికారి ఆదర్శ గ్రామం సర్టిఫికెట్ గ్రామస్తులకు అందించారు.ఏమైనా చిన్న చిన్న గొడవలు వస్తే పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండా,గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో సమస్యల పరిష్కారం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

## మండపాల ఏర్పాటుకు
# పోలీసులు అనుమతి తప్పనిసరి



**భిక్కనూరు ఆగస్టు 17 ప్రజాజ్యోతి** బిక్కనూరు ఎస్సై ఆంజనేయులు ఆదివారం మండప నిర్వహకులకు పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మండపాల ఏర్పాటుకు పోలీసులు అనుమతి తప్పనిసరని, శబ్ద కాలుష్యాన్ని కలిగించే డీజేల నిర్వహణ వద్దని, పోలీసుల నిబంధనలను పాటిస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలన జరుపుకోవాలని ఆదేశించడు.

# కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట



**బిక్కనూరు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లింగ మహాక్షేత్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి, వేద పండితులు ,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం విగ్రహ ప్రతిష్టాపన ఉంటుందని, ఆలయ కమిటీ సభ్యులు కోడిప్యాక ఆంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగాతరంగాలు సమాజ ప్రతిబింబాలు





**మోర్తాడ్ ఆగస్టు 17(ప్రజా జ్యోతి)** గంగా తరంగాలు కవిత సంచిక నేటి సమాజానికి ప్రతిబింబంగా నిలుస్తుందని ప్రముఖ కవులు ఇందూర్ బాల సాహిత్య వేదిక అధ్యక్షులు కాసర్ల నరేష్ రావు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కార గ్రహీత వి.పి చందన్ రావులు అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆదివారం ప్రముఖ కవయిత్రి దడవె గంగాజమున రచించిన గంగా తరంగాలు కవిత సంచికను అతిథుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిపారు. సమాజంలోని అనేక అంశాలను ప్రతిబింబించేలా కవితా సంపుటి వుందని వారు అన్నారు. రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానివల్ల కొత్త కవులు ముందుకు వస్తారని అన్నారు. కవితా సంపుటిలను అందరికీ అందజేశారు. పుస్తక రచయిత దడివే గంగజమునను వారి గురువులు నంబల గిరి శ్రీదేవి దంపతులతో పాటు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శతాధిక పుస్తక రచయిత భవాని సాహిత్య వేదిక కరీంనగర్ అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్, తెలంగాణ రచయితల వేదిక సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ వివిధ జిల్లాలకు చెందిన కవులు శారద, కృష్ణవేణి గడప, అంగల శ్రీవాణి, ప్రవీణ్ శర్మ, తిరుమల శ్రీనివాస్ ఆర్య లతో పాటు కవులు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు

# ఉట్టి కొట్టిన శ్రావణి యువతరం యూత్ సభ్యులు సన్మానించారు



**ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో శనివారం రాత్రి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గోపాల కల్వ నిర్వహించారు, సుమారు మూడున్నర గంటల పాటు ఉట్టి కొట్టడానికి గ్రామస్తులు ఒకరిపై ఒకరు పోటీ పడగా ఎస్సీ అంబేద్కర్ కాలానికి చెందిన కమ్మరి శ్రావణ్ ఉట్టి కొట్టడం జరిగింది.దీంతో ఆ యువకుడికి ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి మందిరం వద్ద యువతరం యూత్ సభ్యులు ఘనంగా శాల్వా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెగ్గ ప్రవీణ్ కుమార్ డీలర్, ఉంద్రుగు నవీన్, జెగ్గ నవీన్, తొగరి గణేష్, మద్దెల గణేష్, సున్నం ధర్మపురి, సిద్దార్థ,జెగ్గ రణదీప్, ఆలయ పూజారి కమ్మరి జానీ తదితరులు పాల్గొన్నారు.

# తాళ సప్త భజన వారం రోజుల ముగింపు ఉత్సవం



**సిరికొండ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో గల శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో 89వ తాళ సప్త భజన పోయిన ఆదివారం ప్రారంభించారు. ఆదివారంతో తాళ సప్త భజన వారం రోజుల ముగింపు ఉత్సవం నిర్వహించారు. తాళ సప్త భజన ఎందుకు నిర్వహిస్తారు. ఎప్పుడు ప్రారంభిస్తారు అంటే శ్రావణ మాసంలో ఈ సమయంలో పంట పొలాలకు చీడపురుగులు ఆశించకుండా పంటలు సమృద్ధిగా రావాలని ఏడు రోజులు భక్తిశ్రద్ధలతో తాళ సప్త భజన చేస్తారని ఆలయ అర్చకుడు శ్రీకాంత్ శర్మ తెలిపారు. అలాగే వర్షాలు కురవాలని వారం రోజులు యజ్ఞంతోపాటు నీటి యాగం కూడా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాల సప్త భజన కమిటీ సభ్యులు సొప్పరి బాలయ్య, తెనుగు పెంటయ్య, చెరుకుపల్లి రాములు, గుండారం సాంబయ్య, బోయిడి గోపాల్, గురుజల గంగన్న, గాజుల నర్సయ్య, దేశ్పాండే భూమేశ్వర్, చిట్యాల రాజన్న, కార్యక్రమం నిర్వహించడంలో పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా జరుపుకున్న కొండూర్ గౌడ సంఘం

**సిరికొండ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండూరు గ్రామంలో ఆదివారం సర్వాయి పాపన్న 375 వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ 400 ఏళ్ల క్రితమే బహుజన రాజ్యాన్ని సాధించిన గొప్ప చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని భూస్వాములను, దొరలను, పెత్తందారులను, జమీందారులను ఎదిరించి గోల్కొండ కోటను ఏలిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. నేడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు మాట్లాడుతున్నాయి కానీ గత 400 ఎండ్ల క్రితమే బహుజన రాజ్య స్థాపించిన గొప్ప నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్ నర్స గౌడ్, వంశీ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, ఆనంద్ గౌడ్, వినోద్ గౌడ్, సురేష్ గౌడ్, శ్రావణ్ గౌడ్, జగదీష్ గౌడ్, రంజిత్ గౌడ్, సిద్దు గౌడ్ తదితరులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# సిద్ధిపేట పేరు ప్రతిష్టలను చాటిచెప్పాలి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి)** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడంలో పరిష్కరించేందుకు ఫోటోగ్రాఫర్ జర్నలిస్టుల పాత్ర సమాజంలో మరువలేనిది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో రాష్ట్రం స్థాయిలో అవార్డుకు ఎంపిక అయిన ఫోటోగ్రాఫర్ లు బాబూరావు సతీష్ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేట పేరును రాష్ట్రంలో దేశంలో మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా కృషి చేయాలి అని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు తమ దృష్టికి తీసుకరావాలి అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సహకరించాలి అని కోరారు. ఫోటోగ్రాఫర్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రీ రేవంత్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు గయాజుద్దీన్ అర్షద్ నాజ్జు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి)** భవనాలు పెరగడం, ఆసుపత్రిలో ప్రజలు పెరగడం నిజమైన అభివృద్ధి కాదని ప్రజల ఆరోగ్యం మెరుగు కావడమే నిజమైన అభివృద్ధి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చెప్పారు. జాతీయ యోగా పోటీలకు రాష్ట్రం నుంచి ఎంపికైన సిద్ధిపేట యోగా సాధకులను ఆదివారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలుష్య పరిస్థితుల్లో సమాజాన్ని ఆరోగ్యవంతం చేయడం నిర్మాణాత్మకమని చెప్పారు. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ యోగ సాధకులను తయారు చేయడం, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు పంపించడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన ఈ 8 మంది క్రీడాకారు లు జాతీయస్థాయిలో పతకాలు సాధించి సిద్దిపేట ఖ్యాతిని చాటాలని సూచించారు. యోగాసనాలు కేవలం క్రీడ మాత్రమే కాదన్నారు.మానసిక ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనానికి ఆధారం యోగ పునాది వంటిదని చెప్పారు. ఆరోగ్య సిద్దిపేట నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తోట సతీష్, సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, అసోసియేషన్ సభ్యులు బసవరాజు కుమార్ సాయి సంపత్ పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



**రాయపోల్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి** రాయపోల్ మండలం రామారం గ్రామనికి చెందిన వడ్ల యాదగిరి మనవరాలు దివ్య శ్రీ వివాహానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పుస్తె మట్టెలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు జాల దుర్గాప్రసాద్. సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన గోపాల్, రెడ్డబోయిన వెంకట్, చంద్ర రెడ్డి, వంజరి చంద్రం, కుమ్మరి స్వామి, వడ్లకొండ ప్రవీణ్,కుమ్మరి నర్సింలు, కుమ్మరి అంజయ్య,ఉషిగారి స్వామి,ఎలుక నాగులు,ఎలుక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి 25వేలు విరాళం అందజేత

- చిమ్ముల నాగేందర్ రెడ్డి



**మర్కూక్ ఆగస్టు 17(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి కర్కపట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిమ్ముల నాగేందర్ రెడ్డి వినోద దంపతులు 25వేల రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రధాన డోర్స్ కోసం 25వేల రూపాయల విరాళం అందజేసిన నాగేందర్ రెడ్డి వినోద దంపతులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాళ్ల బండి బాలకృష్ణ , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల కారణంగా అధికారులకు ప్రజలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్









**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఆదివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పెద్ద చెరువు అలుగు పారి టేక్మాల్ , దన్నూరా రోడ్డు వరద ప్రవాహం గురైన ప్రాంతాన్ని , పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కురుస్తున్న భారీ వానల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉదృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండా చూస్తున్నామన్నారు. .ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ తాహసిల్దార్ తులసీరామ్, ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, ఈ.ఈ ఇరిగేషన్ శ్రీనివాసులు, సంబంధిత పంచాయతీ సెక్రటరీలు, సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధనలను ప్రపంచానికి చాటిన మహనీయుడు

- మహాత్మ బసవేశ్వరుడు - ఘనంగా విశ్వగురు విగ్రహావిష్కరణ
- మనుషులందరూ ఒక్కటే కులమతాలు లేవని ప్రబోధించిన మహనీయుడు బసవేశ్వరుడు.
- గొప్ప సామాజిక విప్లవకారుడు, సంఘసంస్కర్త బసవేశ్వరుడు.
- వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా ప్రధాన కార్యదర్శి పటోళ్ల మల్లికార్జున పాటిల్



**అల్లాదుర్గం ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. మనుషులందరూ ఒకటేనని, కుల మతాలు లేవని ప్రబోధించిన గొప్ప సంఘసంస్కర్త మహనీయుడు శ్రీ మహాత్మా బసవేశ్వరుడని వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పాటిల్ అన్నారు. అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని, గ్రామ బసవేశ్వర కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు బసవేశ్వరునికి పూజలు, భజన కార్యక్రమ లతో బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మల్లికార్జున పాటిల్ మాట్లాడుతూ 12వ శతాబ్దంలో అవతరించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సంఘసంస్కర్త మహనీయుడు బసవేశ్వరుడు అని, కులమతాలకు అతీతంగా లింగ వివక్షకు వ్యతిరేకంగా విగ్రహ విగ్రహారాధన ఖండిస్తూ ప్రజలను ఆలోచన పరులను చేసిన గొప్ప మహనీయుడు అన్నాడు . బడుగు బలహీన , దళిత, వర్గాల అభివృద్ధికి కృషి చేస్తూ కులమతాలు మానవ సృష్టి అని మనుషులందరూ ఒక్కటేనని ప్రపంచానికి తన బోధనలతో చాటి చెప్పిన ఆదర్శమూర్తి అన్నారు. సమాజంలో అసమానతలు పోగొట్టడానికి అందరూ ఒకటే అని చెప్పడానికి లింగాయత్ పేరుతో ప్రత్యేక ధర్మాన్ని మతాన్ని స్థాపించిన సద్గుణ సంపన్నుడు బడుగు బలహీన వర్గాల కడుపు నింపిన తర్వాతే భుజించిన ఏకైక కరుణామయుడు బసవేశ్వరుడని, ఆయన చూపిన బాటలు ప్రతి ఒక్కరు నడవాలని, సూచించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ స్వామి కార్యదర్శ జగదీశ్వరప్ప, నాయకులు అశోక్ బాబు, గ్రామ బసవేశ్వర కమిటీ గౌరవ అధ్యక్షులు గౌరప్ప, అధ్యక్షులు బారాధిరాజు. ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు నాగరాజు, బసంత్ రావు ,విశ్వేశ్వర్, దయానంద్ ,దయానంద్, రాములు ,బసవరాజ్ ,తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎక్కడి చెత్త అక్కడే..పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం..

**మునిపల్లి ఆగస్టు 17, ప్రజాజ్యోతి.** మునిపల్లిమండలములోగల గ్రామాల్లోగతకొన్ని నెలల నుండి పారిశుద్ధ్యం తీవ్రత పెరుగుతుంది. గ్రామ పంచాయతీల ఆధ్వర్యములో ప్రతి రోజు సేకరించే చెత్త పూర్తిగా నిలిచి పోయింది. వేసవికాలం లోనే చెత్త తీసుకెళ్లటం మానేశారని ప్రజలు చెప్పుతున్నారు.అయినప్పటికీ అప్పట్లో పారిశుద్ధ్యం పై అంతగా ప్రభావము పడలేదు.కానీ జూన్ నుండి ప్రారంభమైన వర్షాకాలము సీజన్లో కురుస్తున్న వర్షాలకు ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి కుళ్లిపోతుందని,దీంతో తీవ్ర దుర్వాసన పెరుగుతుందని అప్రజలంటున్నారు. కుళ్లిన వ్యర్థాలలో దోమలు, ఈగలు తయారై విజృంభిస్తున్నాయి. వీటి కారణంగా ప్రజలు విషజ్వరాల బారిన పడ్తున్నామని ప్రజలు చెప్తున్నారు. ఇప్పటి వరకు గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు పిచికారి మందులైన చేయలేదని ప్రజలంటున్నారు. వర్షాలకు పెరిగే పిచ్చి గడ్డిని కూడా అధికారులు తొలగించే ప్రయత్నం చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సర్పంచ్ లో పదవి కాలము ముగియటముతో తామేమీ చేయలేమని సర్పంచులు చెప్పుతున్నారు. పంచాయతీ కార్యదర్శి లను,మండల అభివృద్ధి అధికారులను అడుగుతే నిధులు లేవని, ఇప్పటి వరకు చేసిన పనులకే సరైన బిల్లులు రాలేవని వారు ఎ దురు సమాధానము ప్రజలకు ఇస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. విష జ్వరాల కారణంగా ప్రజలు ఆస్పత్రులకు వెళ్ళుతున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వము పరిపాలన నిమిత్తము నియమించిన ప్రత్యేక అధికారులు అడ్రసు లేకుండా ఉన్నారని, ప్రజలంటున్నారు. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నామని మండల ప్రజలు అంటున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కూడా వారి పరిదిలోగల ముందస్తు ఆరోగ్య చర్యలు తీసుకోవటములో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంభందిత ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు సహాయక చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 17 :** వర్షాలు వరదలు సహాయక చర్యలు భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను ఆయన ఆదివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదుల రిజిస్టర్ ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాప్రజలకు సహాయం అందించడానికి, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి అధికారుల యంత్రాంగం సిద్ధంగా ఉందో లేదో తెలుసుకుంటామని .వరదలు వచ్చినప్పుడు లేదా వచ్చే అవకాశం ఉన్నప్పుడు చేపట్టే నియంత్రణ చర్యలకు కంట్రోల్రూమ్ ఉంటుందన్నారు ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వారిని కలిసి తెలుసుకుని, తగిన సహాయం అందించడానికి సహాయపడు తుందన్నారు.

# ఎల్లాపూర్ బ్రిడ్జి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, పాపన్నపేట్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 17:** క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి వరద ప్రవాహాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. సింగూర్ ప్రాజెక్ట్ ద్వారా 50 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరిగింద ని ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేసిన పక్షంలో వరద ఉధృతి తాకిడి ఉంటుందని ఆర్ అండ్ బి అధికారులు కలెక్టర్ కు వివరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వర్షాలు వరదల వలన రైతులకు గాని సామాన్య ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని నీటిమట్టాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం యూత్ కార్యవర్గం ఎంపిక




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** పెద్ద శంకరంపేటలో ఆర్యవైశ్య సంఘం యూత్ కార్యవర్గం ఆదివారం పేటలోని ఆర్యవైశ్య భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షుడిగా గడ్డం మల్లేశం ప్రధాన కార్యదర్శి.. సంగమేశ్వర్ కోశాధికారి.. బొడ్ల ఆనంద్ కుమార్.., ఉపాధ్యక్షులుగా దాదిగారి నరేష్, మణి కిరణ్, కార్యదర్శులుగా కందుకూరి శ్రీకాంత్, ప్రమోద్ ఉప కోశాధికారిగా వంశీ, ప్రమోద్ వీఆర్వోగా దాదిగారి వినీత్, పురం కిషోర్లను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు గడ్డం మల్లేశం మాట్లాడుతూ సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి యూత్ అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన ఆర్యవైశ్య సంఘం పెద్దలకు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన గ్రామ పెద్దలు



**మనోహరాబాద్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** ఘనంగా గ్రామంలో గ్రామదేవతలకు బోనాల పండుగ నిర్వహించారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం, ఘనంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించారు ఈ పండుగలో సందర్భంగా గ్రామ పెద్దలు గ్రామ యువ నాయకులు పలువురు పాల్గొన్నారు. డప్పు చప్పులతో బోనాల ఊరేగింపు పెద్ద గౌడ ఇంటి వద్ద నుంచి కల్లుఘటం గ్రామదేవతలకు సమర్పించారు. వీటితోపాటు పట్టు వస్త్రాలు పూలమాలలు అమ్మవారి దేవాలయాలను ఘనంగా అలంకరించారు.

# మానవత్వం చాటుకున్న ప్రముఖ సామాజిక సంఘ సేవకుడు డిఓం ప్రకాష్



**కల్హే ర్. 17.ఆగస్టు. ప్రజా జ్యోతి** నారాయణఖేడ్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన అస్రా బేగం డెంగ్యూ జ్వరంతో హైదరాబాద్ ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్లేట్లెట్స్ గణనీయంగా తగ్గిపోవడంతో, అరుదైన ఓ నెగటివ్ ప్లేట్లెట్స్ అవసరం ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవకుడు, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డి. ఓం ప్రకాష్ వర్షాన్ని లెక్కచేయకుండా నారాయణఖేడ్ నుండి హైదరాబాద్ చేరుకుని తన అరుదైన ఓ నెగటివ్ గ్రూప్ ప్లేట్లెట్స్‌ను అందించారు. ఓం ప్రకాష్ గారి సేవా భావం పట్ల నారాయణఖేడ్ ప్రజలతో పాటు సంగారెడ్డి జిల్లా వాసులు కూడా అభినందనలు తెలియజేస్తున్నారు. సామాజిక సేవ అంటేనే గుర్తుకు వచ్చే మొదటి పేరు డి. ఓం ప్రకాష్ అని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## వినాయక చవితిని శాంతి యుతంగా జరుపుకోవాలి



ఘట్ కేసర్ ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) : వినాయక చవితిని పురస్కరించుకొని ఘట్ కేసర్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఘట్ కేసర్ సి.ఐ.బాల స్వామి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు మల్లి జంగయ్య యాదవ్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు వినాయక చవితిని శాంతి యుతంగా జరుపుకోవాలని 9రోజా 11రోజులు మాత్రమే ప్రతిష్టించాలని, మండపంలో చెడు పనులు చేయకూడదని,భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేయాలని సూచించారు, కొందరు బయట వ్యక్తులు వచ్చి గొడవ చేయాలని ప్రయత్నిస్తే వారిని సామరస్యంగా పంపించేయాలని లేని పోలీస్ అధికారులకు తెలియ జేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ, ప్రభాకర్, డీసీసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు రవి కాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మైనారిటీ నాయకులు అన్ను, కూతుబ్ తో పాటు వివిధ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## యాదవ మహాసభలో పాల్గొన్న రాగం అభిషేక్ యాదవ్



శేరిలింగంపల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శేరిలింగంపల్లి నల్లగండ్ల.. అఖిల భారత యాదవ్ మహాసభ, లో పాల్గొన్న రాగం అభిషేక్ యాదవ్. గోకుల్ యాదవ్ సంఘం వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్ మాట్లాడుతూ... ఆ శ్రీ కృష్ణ పరమాత్ముని కృపతో ప్రజలందరూ పై ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా వేడుకొన్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు యాదవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మబండలో స్మశానవాటికల సుందరికరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోగల హిందు, క్రిస్టియన్ స్మశ నవాటికలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేసి గ్రేవియర్డ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రిస్టియన్ స్మశానవాటికలో చెట్లు పెట్టి అందరికరించాలని యూబిడి అధికారులకు తెలిపారు. అలాగే హిందు స్మశానవాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, సిట్టింగ్ గ్యాలరీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. అదేవిధంగా వాష్ మాన్ రూమ్, పూజగది నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పి.ఇక్బాయల్, ఎం.సత్యరాజు, ఎం.దేవదాస్, సుమన్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యూబిడి సూపర్వైజర్ నాగ రాణి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపానికి కర్ర పూజ నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో వినాయక చవితి ఉత్సవాల గురించి 27 వినాయక మండపాలకు ఆదివారం కర్ర పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, గణేష్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, అశ్విత్, నందు, రిత్విక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సామాజిక వర్గంలో 90% పేదవారే ఉన్నారు

- ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జంతర్ మంతర్ వద్ద ధర్నాకు బయలుదేరిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) : రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన 36 గంటల ధర్నా కార్యక్రమానికి పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో డిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న వారిలో 90% పెదవారే ఉన్నారని, వారి కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.

# బాబోయ్ కుక్కలు...!

- పరిగి పట్టణములో కుక్కల స్వైర విహారం
- ఒక్క రోజే 16 మందిని దాడి చేసి గాయ పరిచిన కుక్క,
- గుంపులు గుంపులుగా తిరుగుతున్న శునకాలు భయాభ్రాంతుల్లో జనాలు
- బడి పిల్లల తల్లిదండ్రుల ఆందోళన – ద్విచక్ర వాహనదారుల్లోనూ భయ







పరిగి, ఆగష్టు 17 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణములో ఆదివారం కుక్క జనాలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఆదివారం ఒక్క రోజే 16 మందిని కుక్క దాడి చేసి గాయపరిచిన సంఘటనతో పట్టణము ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్క దాడుల్లో గాయపడిన వారు అశోక్ (20) నజీరాబాద్, సయ్యద్ ఖాజా పాషా(65) పరిగి, నాగమని (60) పరిగి, కె. బుచ్చయ్య (51) పరిగి, భరత్ (22) మేడికొండ, అంజయ్య (60) మైల్వార్, అర్జున్ (20) చౌడాపూర్, బుగ్గమ్మ (50) పరిగి, జి. సుదర్శన (25) గూడూరు, యుండి హసీబ్ (32) పరిగి, షేక్ అహ్మద్ (50) గుర్మిట్కాల్, రామ్ పవార్(42) కొత్తూర్, రవి(32) రాఘవాపూర్, కే. తేజస్విని (16) పరిగి, సరోజ (24) కిష్టాపూర్, గులాం షఫీ (42) హైదరాబాద్, వున్నారు. వీరు పరిగి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. పరిగి నియోజకవర్గం లో నిత్యం ఏదో ఒక చోట కుక్కకాటు బాధితులు కనిపిస్తున్నారు. పశువులపైనా కుక్కలు దాడి చేస్తున్న సంఘటనలు అనేకం. కుక్క కాటుతో ప్రభుత్వ ఆసుపత్రి కంటే ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారి సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుంది. పరిగి మున్సిపాలిటీ తోపాటు పలు గ్రామాల్లో కుక్కల సంఖ్య భారీగా పెరిగింది. గత సంవత్సరం కుక్కలకు సంతతి పెరగకుండా నియంత్రణ అపరేషన్లు చేసినా నివారించలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. కుక్కలు, కోతుల నియంత్రణ బాధ్యత, ఆయా మున్సిపాలిటీలదే అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనల కారణంగా పూర్తిస్థాయిలో నివారించలేకపోతున్నారు. పరిగి మున్సిపల్ కార్యాలయం ప్రక్కన వున్న భవనంలో అప్పట్లో ఏనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్థానిక సంస్థల పాలక వర్గాలు దృష్టి సారిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి.

**బడి నుంచి వచ్చే వరకు భయమే :** పట్టణములో కుక్కల దాడుల సంఘటనలు రోజు రోజుకు పెరుగుతుండడంతో బడి నుంచి తమ పిల్లలు ఇంటికి చేరే వరకు తల్లిదండ్రులను భయం వెంటాడుతూనే ఉంది. పట్టణములో ప్రభుత్వ, ప్రైవేటు వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలకు వెళ్లి వచ్చే విద్యార్థులు రోడ్లపై నడుచుకుంటూ వచ్చే క్రమంలో కుక్కల గుంపులు వెంటబడుతున్నాయి. గతంలో పలువురు గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న కుక్కల దాడులతో తల్లిదండ్రులే స్వయంగా పాఠశాలలకు వెళ్లి దించి వస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటి రేబీస్ వ్యాక్సిన్ కొరత, వైద్యాధికారుల నిర్లక్ష్యం: బిఆర్ఎస్ నాయకులు

పరిగి పట్టణంలో ఒకే రోజు 17 మందిని కరిచిన కుక్క కాటుతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా కుక్క కాటుకు సంబంధించిన యాంటి రేబీస్ వ్యాక్సిన్ లేకపోవడంతో వైద్యులు తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా మెడిసిన్ లేకపోవడంతో బాధితులు అయోమయంలో వున్నారు. గత 45 రోజులుగా విపరీతమైన కుక్క కాటు కేసులు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినా కూడా తగిన మెడిసిన్ లేకపోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాస్కర్, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహిర్ అలీ, జాక్ రవికుమార్, పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్యులను అడుగగా తమ దగ్గర కుక్కకాటుకు తగిన మందు లేదని తెలియజేశారు. పై అధికారులకు ఫోన్లో సంప్రదించగా వారు నిర్లక్ష్యంగా స్పందించారని వారు తెలిపారు. గత నెలలో 250 కుక్క కాటు కేసులు, ఈ నెలలో ఇప్పటికీ 160 కి పైగా కేసులు వచ్చినట్లు వైద్యాధికారి తెలిపారని, ఈ ఒక్క రోజులో 16 డాగ్ బైట్ కేసులు వచ్చాయని తెలిపారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికీ కూడా తగు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) : రూ.3 కోట్ల 61 లక్షల రూపాయలతో మల్టీ జనరేషన్ పార్క్ ప్రారంభోత్సవం, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో రూ.3 కోట్ల 61లక్షల రూపాయల అంచనావ్యయంతో మల్టీ జనరేషన్పార్క్ ప్రారంభోత్సవం నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...మీ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం మయూరి నగర్ కాలనీ లో రూ. 3 కోట్ల 61 లక్షల రూపాయల తో మల్టీ జనరేషన్ పార్క్ ప్రారంభోత్సవం సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని,సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ అన్నారు.సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మయూరి నగర్ కాలనీలో గల 2 కోట్ల 50 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన మల్టీ జనరేషన్ పార్క్ ను అన్ని రంగాలలో సుందరికరించి,అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో,అన్ని రకాల మౌలిక వసతులతో సుందరికరించి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకువచ్చామని, ఆదివారం పార్క్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, నేటి తో ప్రజలకు అందుబాటులో కి వస్తుంది అని,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు, కాలనీ వాసులకు వృద్దులకు,చిన్న పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని,పార్క్ సుందరికరణ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువచ్చామని, పార్క్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం ద్వారా పిల్లలకు, పెద్దలకు వాకింగ్ చేసుకోవడానికి సులభంగా ఉండి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుంది అని, పార్క్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి,అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పార్క్‌లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. రాబోయే రోజులలో మన శేరిలింగంపల్లి నియోజక వర్గంలో మరిన్ని కాలనీ లలో పార్క్ లను ఏర్పాటు చేసి,ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతు న్నదని, ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని,ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ నాడిగడ్డ తాండాలో తీజ్ ఉత్సవంలో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మారబోయిన రవి యాదవ్







శేరిలింగంపల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ డివిజన్‌లోని నాడిగడ్డ తాండాలో ఘనంగా తీజ్ ఉత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గోపాల్ నాయక్, తిరుపతి నాయక్ వారి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించగా,గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవియాదవ్ ఈ ఉత్సవంలో పాల్గొన్నాను.ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కృష్ణారావు శేరిలింగంపల్లి నియోజకవర్గం మొత్తం డివిజన్ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్‌గా నిర్వహించబడింది తీజ్ ఉత్సవ సందర్భంగా సాంప్రదాయ నృత్యాలు, సంగీతం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగగా,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు యువజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవం ద్వారా సామాజిక ఐక్యత సాంస్కృతిక వైభవం మరింత ప్రకాశవంతమయ్యాయి ఆయన అన్నారు.

## ఎర్ర జెండా పుట్టిందే దోపిడీదారుల నుండి ప్రజల్ని విముక్తి చేయడానికి అంతు తీర్చడానికి జగదిరిగుట్ట, హనుమాన్ నగర్‌లో ఎర్ర జెండా



కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) : కూకట్ పల్లి మండలం, జగదిరిగుట్ట లోని హనుమాన్ నగర్ లో బస్తీ లో కూకట్ పల్లి శాఖ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ జెండా ఎగరావేశారు. ఈ జెండా ను కూకట్ పల్లి శాఖ కార్యదర్శి ఈ ధర్మారావు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ లు పాల్గొని వారు మాట్లాడుతు ఎర్ర జెండా పుట్టిందే దోపిడీ దారుల అంతు తేల్చడం కోసమే అని ప్రజలు, కార్మికులు ఎర్ర జెండా కు మద్దతుగా ప్రజా పోరాటాలలో పాల్గొని మన హక్కులను మనం కాపాడుకుందాం అని అన్నారు. ప్రజల వద్దకే సిపిఎం వస్తుందని అన్నారు. మీ సమస్యలను పోరాటాలు చేసి పరిష్కారం అయ్యేవరకు ఎర్రజెండా అండగా ఉంటుందని ఇలాంటి సమస్యలు ఉన్న ఎర్రజెండా నాయకత్వానికి చెప్పాలని వాటి పరిష్కారం కోసం పరిష్కార మార్గాలను పోరాటాల రూపంలో పరిష్కారం చేసుకుందామని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేని వాళ్లకు ఇవ్వాలని లేని పక్షంలో ప్రజల్ని ఐక్యం చేసి కలెక్టర్ ఆఫీస్ నందు ధర్నా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాట్లాడారు. తదనంతరం ట్రాన్స్ఫారం పక్కన ఉన్నటువంటి చెత్త తో కూడిన మట్టి కుప్పలను శ్రమ ధానం ద్వారా తొలగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కూకట్ పల్లి శాఖ కార్యదర్శి పిధర్మారావు, మండల కమిటీ సభ్యులు ఎస్ రెడ్డి రంగారెడ్డి, కృష్ణారావు, రాము, జోగారావు బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జవన్గి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు.. తప్పిన ప్రాణ నష్టం





బషీరాబాద్, ఆగష్టు 17 ప్రజా జ్యోతి : ఎడతెరిపి లేకుండా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి జీవన్గి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు తప్పిన ప్రాణ నష్టం గ్రామస్తులు కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల జీవన్గి గ్రామానికి చెందిన బోయిని బిచ్చమ్మకు చెందిన ఇల్లు శనివారం అర్ధరాత్రి (03)గంటల సమయంలో ఇంట్లో నిద్రిస్తుండగా ఇల్లు దూలము విరిగి బటిపైన పడడం జరిగింది. ప్రమాద సమయంలో బోయిని బిచ్చమ్మకు స్వల్ప గాయాలు అయినట్టు అక్కడున్న కాలనీవాసులు తెలిపారు. దీంతో అక్కడ ఉన్న కాలనీవాసులు, ఊపిరి పీల్చుకున్నారు.

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గోడలు పూర్తిగా దెబ్బతిని ఇల్లు దూలము కూలినట్లు అక్కడున్న కాలనీవాసులు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితురాలు బోయిన బిచ్చమ్మ ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

## మాజీ ఎమ్మెల్యే నారాయణరావును మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి విట్టల్ రెడ్డి



బషీరాబాద్, ఆగస్టు 17 ప్రజాజ్యోతి : తాండూరు మాజీ ఎమ్మెల్యే నారాయణరావుని బషీరాబాద్ లోని వారి నివాసంలో పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి విఠల్ రెడ్డి ఆదివారం రోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. భవిష్యత్ కార్యాచరణపై తీసుకోవలసిన చర్యలపై విశ్లేషణాత్మకంగా,వివరనాత్మకంగా చర్చించారు. ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావుని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, పట్లోళ్ల నర్సింలు, వెంకట్ రెడ్డి, పాండురంగ రెడ్డి, వెంకటరెడ్డి, మాధవరెడ్డి, నర్సింలు,రజాక్, తాహెర్, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు యం రోహిత్ మహారాజ్



బషీరాబాద్, ఆగస్టు 17 ప్రజాజ్యోతి : బషీరాబాద్ మండల కేంద్రములోని ఆదివారం రోజు మహారాజుల ఆప్తుడు కీర్తి శే శివ ప్రసాద్ మాజీ ఎంపీటీసీ తనయులు అజయ్ ప్రసాద్, విజయ్ ప్రసాద్ ,నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు యం రోహిత్ మహరాజ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి రేఖ పవన్ ఠాకూర్, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్, సిద్ధార్థ, పుల్లప్ప, దన్ సింగ్, రాములు, రాజన్న, ఆర్ఎంపి డాక్టర్ సాబన్న, రాము నాయక్, ఖాలీద్, తదితరులు పాల్గొన్నారు.

## దోమ ఎస్సై వసంత్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన విద్యార్థి సంఘం నాయకులు




దోమ ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా దోమ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ వసంత్ నాయక్ ను ఆదివారం నాడు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై వసంత్ మాట్లాడుతూ..న్యాయం కోసం,నిజం కోసం నిర్భయంగా పోలీస్ శాఖలో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు.అనంతరం గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపి ప్రజాసంఘాల తరుపున న్యాయం కోసం ఎల్లప్పుడు తాము పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, గోపాల్ నాయక్,సునీల్ నాయక్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాభారతి భాగ్యనగర్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



శేరిలింగంపల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి గ్రామంలో ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో సేవా భారతి భాగ్యనగర్ సంస్థ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్న పిల్లల ఆటపాటలతో ఘనంగా నిర్వహించినారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బాసర త్రిబుల్ ఐటీ రిటైర్డ్ వైస్ చైర్మన్. ప్రొఫెసర్ రాజ్ కుమార్.సేవా భారతి తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి వాసు ఊసుల మూర్తి.గోల్కొండ బాగ్ సంఘచలక్ కర్త కొండ శ్రీకాంత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నాయకులు సంఘ సేవకులు, చింతల్ రాజన్న,జెరిపెటీ ఈశ్వర్, బిక్షపతి,నర్సింగ్ రావు,ముద్దంగుల తిరుపతి, ముద్దంగుల గిరి, ఓం ప్రకాష్, అరవింద్, దాత్రిక శ్రీనివాస్, డాక్టర్ నాగరాజు, మురళీధర్ రావు,హరి శంకర్ యాదవ్, విజయ రెడ్డి, గుంజ నాగేష్, మంజుల హనుమంతు, వల్లపు గోవింద్, జరిపేటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ఆగస్టు 17,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రి ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి



ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 17 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.అనంతరం ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, మహేశ్వర్ రావు, రాజేశ్వర్ రెడ్డి,ప్రకాశ్, ఏనుగుల రాజు, మణి,మున్నా,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని తానై నిలిచిన కేటీఆర్

**మాజీ ఎంపిటిసి కుంటయ్య కూతురి వివాహానికి బి అర్ ఏస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**నూతన దంపతులకు ఆశీర్వాదం**
**కుంటయ్య కుటుంబానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కే టీ అర్**
**రుణపడి ఉంటామని కుంటయ్య కుటుంబ సభ్యులు**

తంగళ్ళపల్లి ఆగస్టు 17: (ప్రజా జ్యోతి)
తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ (గ్రామ మాజీ ఎంపిటిసి , బి అర్ ఏస్ నేత కర్మకోయిన కుంటయ్య కూతురు లక్షిత (భార్గవి) వివాహానికి బి అర్ ఏస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రం



లోని తెలంగాణ భవన్ లో వివాహం జరుగగా, కే టీ అర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఇటీవలే కుంటయ్య ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కుంటయ్య కుటుంబానికి కేటీఆర్ అండగా ఉంటానని, ఇద్దరు కూతుర్ల వివాహాలు చేపిస్తానని హామీ ఇచ్చిన కేటీఆర్. ఇచ్చిన హామీ మేరకు చిన్న కూతురుకు రూ.3 లక్షలు అందజేశారు. కుంటయ్య ఆత్మహత్య చేసుకోక ముందే పెద్ద కూతురు వివాహం నిశ్చయమైంది. ఈ క్రమంలో ఆదివారం పెద్ద కూతురు భార్గవి వివాహం తెలంగాణ భవన్లో ఘనంగా జరిగింది. వివాహానికి హాజరై నూతన దంపతులను ఆయన ఆశీర్వదించారు. కూతురు వివాహానికి ఇచ్చిన మాట ప్రకారం ఆదుకున్న కేటీఆర్ కు కుంటయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామని వెల్లడించారు.

## డోలక్ రాజుకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్

చొప్పదండి, ఆగస్టు 17(ప్రజా జ్యోతి):
చొప్పదండి కి చెందిన డోలక్ రాజు డోలక్ వాయిద్య కళాకారునిగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించారు. ఇటీవల కరీంనగర్ కళాభారతిలో సల్యాజీ బేసికల్ గ్రూప్, సల్యాజీ ఈవెంట్స్ కల్చరల్ ఆర్గనైజేషన్, కళ రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భజన కార్యక్రమం నిర్వహించారు.



తెలంగాణ రాష్ట్రం లోని 50 భజన మండలిలు 10 గంటల పాటు నిర్విరామంగా ఆధ్యాత్మిక భజన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రాజును సన్మానించి వండర్ బుక్ ఆఫ్ రికార్డును అందించారు.

# తదియ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ..

జగిత్యాల అర్బన్, ఆగస్ట్17,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025ఆగస్ట్ 17 ఆదివారం (భానువాసరే ) శ్రావణ మాసం, శుక్ల పక్షం, నవమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు

సూర్య భగవానుని విశిష్టత :

ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం



ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్యానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

సూర్యభగవానుడికి ఆదివారం ప్రత్యేక తాంత్రికఆధ్యాత్మిక పరిహారాలు చేయడం వలన ఆరోగ్యం బాగుంటుంది అని ప్రజల విశ్వాసం ఈ క్రింది సూచనలు పాటించడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది అని పండితులు ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు

1.సూర్యారాధన ప్రాముఖ్యత….
సూర్యుడు ఆత్మకారకుడు, ఆరోగ్యం, కాంతి, కీర్తి, అధికారం, ఉద్యోగం, పదవి, పితృసంబంధాలు మరియు రాజసత్తా కి కారణం. జాతకంలో సూర్యుడు బలహీనంగా ఉంటే



ఉద్యోగంలో అవరోధాలు
ఆరోగ్య సమస్యలు (ప్రత్యేకంగా కంటి, గుండె, రక్తపోటు)
ఆత్మవిశ్వాసం తగ్గడం
తండ్రి లేదా అధికారి వర్గాలతో విభేదాలుసూర్యుడిని ఆదివారం ప్రత్యేక పూజ / తాంత్రిక పరిహారాలతో ఆరాధిస్తే వెంటనే శక్తివంతమైన ఫలితాలు లభిస్తాయి.

2.సూర్యమంత్రాలు(బీజాక్షరాలతో)
(%ు%) బీజ మం
ఓం హ్రాం హ్రీం హ్రౌం సః సూర్యాయ నమః
ఫలితం: ఆత్మవిశ్వాసం, శక్తి, వైభవం, కీర్తి.
జప సంఖ్య: ఆదివారం సూర్యోదయాన్నే 3, 9, లేదా 108 సార్లు.
(%ఎ%) ఆదిత్య హృదయం (తాంత్రిక సంక్షిప్త రూపం)..
ఓం ఆదిత్యాయ విద్మహే దివాకరాయ ధీమహి తన్నః సూర్యః ప్రచోదయాత్
ఫలితం: శత్రువుల నుంచి రక్షణ, శక్తివంతమైన ఆరోగ్యం, దీర్ఘాయుష్షు.
(%ఎ%) సూర్య గాయత్రి మంత్రం..
ఓం భాస్కరాయ విద్మహే మహాద్యుతికరాయ ధీమహి తన్నః సూర్యః ప్రచోదయాత్
ఫలితం: విద్యా విజయాలు, ఉద్యోగం, పదవి, ఉన్నత స్థానం.

3. తాంత్రిక పరిహారాలు (త్వరగా ఫలితమిచ్చేవి).
1. ఆరోగ్య ప్రదాయం
ఆదివారం సూర్యోదయ సమయంలో కంచం లేదా రాగి పాత్రలో నీరు నింపి, అందులో ఎర్ర కుంకుమ, ఎర్ర పువ్వు వేసి సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వాలి.
ఫలితం: శరీర రోగ నివారణ, కాంతి, తేజస్సు పెరుగుతుంది.
2. గోధుమ %-% జాగరీ %-% ఎర్ర పువ్వుల నైవేద్యం…..
ఆదివారం ఎర్ర పుష్పాలతో, గోధుమ రొట్టెలు, బెల్లం నైవేద్యం పెట్టాలి.
ఫలితం: పితృదోష నివారణ, ఆర్థిక అభివృద్ధి.
3. సూర్య తిలకం…..
ఎర్ర చందనంతో నుదుటి మధ్యలో బిందు పెట్టుకోవాలి.
ఫలితం: ఆత్మవిశ్వాసం, ఆకర్షణ శక్తి, అధికారం.
4. మంత్ర జప యజ్ఞం…….
సూర్య బీజాక్షర మంత్రాన్ని 108 సార్లు ఆదివారం ఉదయం సూర్యుని ఎదురుగా జపించాలి.
ఫలితం: తక్షణ శక్తి, విజయాలు, ఉద్యోగంలో ప్రమోషన్.
5. రూబీ రత్నం(మాణిక్యం)…….
బంగారపు ఉంగరంలో 4.5 రక్తరంగు రూబీ ధరించాలి (ఆదివారం ఉదయం సూర్యోదయం సమయంలో, మంత్ర జపం చేసి).
ఫలితం: గౌరవం, రాజసత్తా, ఆరోగ్య బలం.



4. నియమాలు%-%నిబంధనలు…..
ఆదివారం ఉదయం సూర్యోదయానికి ముందు లేచి స్నానం చేయాలి.
ఉపవాసం లేదా కనీసం ఉప్పు వాడకూడదు.
ఎర్రటి వస్త్రాలు ధరించడం శుభం.
పితృదేవతలకు తర్పణం చేయడం ఉత్తమం.
సూర్యుడిని నేరుగా చూడకూడదు, నీటి అర్ఘ్యప్రవాహంలో సూర్యుని ప్రతిబింబాన్ని చూడాలి.
5. జ్యోతిష్య ప్రభావాలు……
సూర్యుని బలం పెరగడం వలన జాతకంలో:
లగ్నబలం పెరుగుతుంది (ఆరోగ్యం, దీర్ఘాయుష్షు)……..
10వ భావం బలం (ఉద్యోగం, రాజకీయం, పేరు ప్రఖ్యాతి)
9వ భావం బలం (ధర్మం, పుణ్యం, తండ్రి ఆశీస్సులు)
అధికార సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి
6. చేసే సమయం %ఢ% విధానం……
1. ఆదివారం ఉదయం సూర్యోదయ సమయంలో ప్రారంభించడం అత్యుత్తమం.
2. మొదట స్నానం చేసి శుభ్రమైన వస్త్రాలు ధరించాలి.
3. సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వాలి.
4. బీజ మంత్రం, గాయత్రి మంత్రం, లేదా ఆదిత్య హృదయం పఠించాలి.
5. ఎర్ర పువ్వులు, బెల్లం, గోధుమ నైవేద్యం పెట్టాలి.
6. చివరగా ప్రణామం చేసి ఆశీస్సులు కోరాలి.
ఇలా చేయడం మూలంగా సూర్యారాధనతో కలిగే ఫలితాలు చాలా త్వరగా కనిపిస్తాయి.
ముఖ్యంగా ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, ఉద్యోగం, గౌరవం లో మార్పు తక్షణమే వస్తుంది.
అలాగే తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజలు అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరి వోద్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్ గౌరవ అధ్యక్షులు: విద్యాసాగర్ -ఆత,ధర్మకర్తలు భారతాల రాజసాగర్, రాజేష్, ప్రవీణ్,చంద్ర శేఖర్, రజని, గంగాధర్, అశ్విని, యాంసాని సత్యనారయణ, రాజేందర్, శ్రీధర్, కోటగిరి శ్రీనివాస్,అర్చకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు

# మానవ జీవితానికి మామిడికి చాలా సంబంధముంది

**ప్రయత్నించకుండా పారిపోయే వాళ్లు పిరికి వాళ్లు**
**వివాహానికి మామిడాకులు తప్పకుండ కావాలి**

జగిత్యాల అర్బన్,ఆగస్ట్17,(ప్రజాజ్యోతి)
కొంత మంది జీవితాలు వివాహం తరువాత మామిడి కాయలలాగ కస్త పుల్లగా ఇబ్బంది పెట్టవచ్చు కాని మామిడి కాయ పుల్లగా వుందని దాన్నలా వదిలేస్తామా తెలివి తేటలతో పప్పులో వేసుకుని నెయ్యి వేసుకుని అన్నంలో తింటాం అలాగే మామిడి కాయతో మెంతి లేక ఆవ బద్దలు చేసుకుని లాగించేస్తాం కొంతమంది ఆరోగ్యానికి మంచిదని మావిడికాయను రసం గ మార్చి పంచదార కలిపి జ్యూస్ ల సేవిస్తారు మనకి తెలివి తేటలుండాలేగాని వివాహం తరువాత సమస్యలొస్తే చక్కగా పరిష్కరించుకోవచ్చుఇంకా కాయ ముదిరాక మావిడికాయతో ఉప్పు కారం నూనె లాంటివి కలిపి ఆవకాయ మెంతి కాయలాంటి ఇంకెన్నో ఊరగాయలు తయారు చేసి సంవత్సరం మంతా ఇష్టంగా లొట్టలు వేసుకుంటూ మరీ తింటాం కొన్ని మామిడి కాయలను చెట్టుకే వదిలేసి అవి పండుగా మారక వాటిని కోసుకొని తినడం రసాలు మనకు లొంగకపోతే వాటిని కస్త నొక్కి మెత్తగాచేసి జీడి పిండి పండు మొత్తము మనకిష్టమొచ్చినట్లు అంటే పండు లాగే లేదా ఆవకాయ సాంబారు పెరుగు వగైరాలతో కలిపి తింటాం పనికి రాని టెంకకు కూడా డబ్బులిచ్చి తీసెస్తు చుట్టు వున్న పండుని తిని వద్దు టెంక పడేస్తాము ఇంకా వివాహానికి వస్తే పెళ్లి జరగాక ఒకరినొకరు అర్థం చేసుకోవాలి తెలియని విషయాలు ఒకరి వలన మరోకరికి కలిగే అసౌకర్యాలని ఓపెన్ గ కోపం లేకుండా ఆవతల వ్యక్తికి కోపం రాకుండా మృదువైన భాషలో సమయం సందర్భం చూసి చర్చించుకుని పరిష్కరించుకోవాలి అప్పుడు ఎలాంటి సమస్య అయినా పరిష్కారమవుతుంది ఇరువైపుల వృద్దులైన తల్లితండ్రులను వారిని ప్రేమగా అభిమానంతో చూసుకోవాలి వారి స్థితిగతులను బట్టి బట్టి ఎప్పుడైనా వాళ్లు ఇంటికొస్తే వాళ్లను గౌరవంగా చూడడం ఒక వేళ తప్పని పరిస్థితుల్లో లేదా ప్రేమగా మిమ్మల్ని వదిలి ఉండలేక పోయి మీతో ఉంటే లేదా ఉమ్మడికుటుంబమైనా ప్రతి నిమిషం అందరూ సంతోషంగా గడపడానికి కొన్ని విషయాల్లో రాజీ పడి ఆ రాజీతో ఆల్లంతా సుఖశాంతులు కలిగేలా చూడడం ఇంట్లో ప్రతి ఒక్కరి భాధ్యతఉమ్మడికుటుంబాలకు ప్రసిద్ధి గుజరాతి వాళ్ళే మొగుడు పెళ్ళం బాగా సంపాదిస్తున్నవుంటే ఆ ఇద్దరి డబ్బు కుటుంబానికే కదాఈ విషయంలో నా డబ్బు నా ఆస్తి అనే మొగుడుపెళ్ళాలని చూసి నేను చాలా సిగ్గు పడుతున్నానుమీ ఇద్దరు కలిస్తే పుట్టే బిడ్డ మీ ఇద్దరికి చెందినప్పుడు మీ ఇద్దరి సంపాదన ఒకటిగా కుటుంబ సంపాదన గా మారదా ప్రేమ అనురాగం ఆప్యాయత ను మించింది డబ్బుమనం పోయినప్పుడు మనం అందించిన ప్రేమ అనురాగం ఆప్యాయత ఈ మూడే మనం బౌతికంగా లేకపోయినా సజీవంగా మనల్ని అందరిమనసుల్లో నిలిపేటట్లు చేస్తాయిమనిషికి ఒక లక్ష్యం ఉండాలి పెళ్లితో పెళ్లాం/మొగుడు పిల్లలు వారి భాధ్యతలు అంటూ ఒక లక్ష్యం ఉంటుంది కష్టపడి పనిచేస్తాం దాంట్లో ఆనందం మనసు నిండా సంతోషం ఉంటుంది

మరి లక్ష్యం లేని జీవిత మెందుకనుస్యాసుల్లో కలిసిపోండి ఇప్పటికైనా తల్లితండ్రులు ఆడపడుచులు యువతీయువకులు తమ మైండ్ సెట్టింగ్ సెట్ చేసుకుని మీ పిల్లల లేదా మీ వివాహం వైపు వడివడిగా అడుగులువేస్తూ వివాహం జరిపించండి లేదా చేసుకోండి పెళ్లికాని వాళ్ళని సమాజం ఎలా ట్రీట్ చేస్తుందో మీకు తెలియదా?ఇంత కష్టపడి మీకోసం చాలా టైమ్ వెచ్చించినందుకు నా మీద అభిమానం తో అయినా వివాహం ప్రాముఖ్యత గ్రహించి వివాహం చేయండి లేదా చేసుకోండి డబ్బును మీరు సంపాదించాలి కాని ఆ డబ్బే మిమ్మల్ని శాసిస్తే మీ జీవితం ఒక పెద్ద సుడిగుండమవుతుంది సమయుంమించిపోకుండా అందరూ హర్షించే నిర్ణయం తీసుకుని మీ కుటుంబాన్ని సుఖసంతోషాలతో నింపెయ్యండి



బి మల్లికార్జున దీక్షిత్
ఫ్యామిలీ కౌన్సిలర్ %ఢ%
కౌన్సిలింగ్ సైకాలజిస్ట్
సెల్ 9133320425

# నాడు ఆదర్శం... నేడు అధ్వాహ్నం...

- శిథిలావస్థలో స్మశాన వాటిక నిర్మాణాలు
- అధికారుల నిర్లక్ష్యంతో పాడైపోతున్న భవనాలు
- హిందూ స్మశాన వాటికపై చిన్న చూపేలా...
- కోట్లాది రూపాయలు బూడిద పాలు
- నాడు ప్రశంసలు... నేడు విమర్శలు...
- అధికారులు, నాయకుల తీరుపై తీవ్ర అసంతృప్తి

హుజురాబాద్, ఆగస్ట్ 17, ప్రజా జ్యోతి :
నాడు రాజకీయ నాయకులు కాదు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆహా ఓహో అంటూ రాష్ట్రానికే ఆదర్శం అని ఊకదంపుడు ఉపన్యాసాలు చేసిన వారే ప్రస్తుతం ఈ నిర్మాణాన్ని గాలికి వదిలేశారు….. కోట్లది రూపాయల డబ్బు వెచ్చించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అత్యంత సుందరంగా నిర్మించిన ఈ కట్టడం అత్యంత దయనియ పరిస్థితిలో ఉంది. ఉద్యానవనాన్ని తలపించే విధంగా హిందూ స్మశాన వాటిక నిర్మాణం చేపట్టారు అప్పటి మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్. కానీ నేడు మహావాటికల పట్టించుకునే న వారు లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఒక్కొ కుల సంఘానికి చూపించే శ్రద్ధలో కొంచమైనా ఈ కట్టడంపై చూపించి ఉంటే దీని రూపురేఖలు మరింతగా అభివృద్ధి చెందేవి. హిందూ స్మశాన వాటిక అభివృద్ధి వల్ల మాకు ఏం ఉపయోగం ఉంది అనుకున్నారో తెలియదు కానీ దాని







అభివృద్ధిని మరిచి మిగతా వాటిపై దృష్టి సారించిన ఈ అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరుపై పట్టణ ప్రజల తీవ్రంగా విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజూరాబాద్ పట్టణ శివారులో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో హిందూ స్మశాన వాటిక నిర్మాణాన్ని చేసి ఆహ్లాదకరంగా అన్ని హంగులతో నిర్మించిన కట్టడం నేడు ఎలాంటి పర్యవేక్షణ లేక శిథిలావస్థకు చేరుకుంది. హుజూరాబాద్ అభివృద్ధిలో దూసుకెళ్తుంది అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ ఈ కట్టడం పై దృష్టి సారించకపోవడం పట్ల పలువురు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. కేవలం ప్రశంసలు, పేరు కోసం పనిచేసే అధికారులు ఉన్నంతకాలం హుజూరాబాద్ ప్రాంత అభివృద్ధి సాధ్యం కాదని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ పరిధిలోని ఓ అధికారి తాను విధుల్లో చేరిన నాటి నుండే హుజూరాబాద్ పట్టణ అభివృద్ధి ఉరుకుల పరుగుల మీద నడుస్తుందని తనకు తానే ప్రచారం చేసుకుంటూ కాలం వెలదీస్తున్నారే తప్ప పట్టణ అభివృద్ధిపై మాత్రం చొరవ చూపడం లేదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ అధికారికి ఫోటోల ప్రచారాలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని విమర్శలు సైతం లేకపోలేదు. గతంలో మున్సిపల్ పాలకవర్గం చేసిన తీర్మానాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఈ అధికారికి హుజురాబాద్ పట్టణంలోని అత్యంత సుందరంగా నిర్మించిన స్మశాన వాటిక అభివృద్ధిపై ఎందుకు శ్రద్ధ కలగడం లేదో తెలియడం లేదు. ఒక కులానికి చెందిన స్మశాన వాటిక పై ఉన్న శ్రద్ధ అన్ని కులాలకు సంబంధించిన హిందూ స్మశానవాటికపై ఎందుకు చూపించడం లేదో ఆయన సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- కోట్లాది నిధులు బూడిద పాలు**

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపంలో అత్యంత ఆహ్లాదకరంగా, హిందూ స్మశాన వాటిక నిర్మాణాన్ని చేశారు. హిందూ స్మశాన వాటిక నిర్మాణం కోసం సుమారు రెండు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి ఈ నిర్మాణాన్ని చేశారు. సుమారు కోటి 50 లక్షల రూపాయల నిధులతో అత్యంత ఆహ్లాదకరంగా ఈ నిర్మాణాన్ని చేపట్టారు. స్మశాన వాటికలో ఎటు చూసినా చెట్లు, పచ్చదనం ఉట్టిపడేలా కనిపిస్తుంటాయి. అలాగే మృతుల కుటుంబ సభ్యుల కోసం స్నానపు గదులు, సేద తీరేందుకు గార్డెన్ ల నిర్మాణాలను చేశారు. అంతేకాకుండా అద్దె గృహాల్లో నివాసం ఉండే వారికోసం ప్రత్యేకంగా రెండు గదులను స్మశాన వాటిక సమీపంలో నిర్మించారు.

**- కుల సంఘానికి ప్రభుత్వ నిధులా.. ?**

ఒక కులానికి చెందిన స్మశాన వాటిక కోసం మున్సిపల్ నిధులు వాడడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలందరికీ ఉపయోగపడే స్మశాన వాటిక ను గాలికి వదిలేసి కేవలం ఒక కుల సంఘ స్మశాన వాటికకు నిధులు విడుదల చేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. హిందూ స్మశాన వాటికలో స్నానాల గదులు, మూత్రశాలలు పూర్తిగా శిథిలావస్థలోకి చేరిన పట్టించుకోని అధికారులు ఒక కుల సంఘానికి చెందిన ప్రహరీ గోడ కూలితే మున్సిపల్ నిధులు వెచ్చించి ఫెన్సింగ్ చేయడం విడ్డూరంగా ఉందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక కుల సంఘానికి కాకుండా అందరికీ ఉపయోగపడే స్మశాన వాటిక మరమ్మతులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**- వెంటనే మరమ్మతులు చేపట్టాలి**
**- సామాజిక కార్యకర్త నల్లబాల వేణుగోపాల్**



హిందూ స్మశాన వాటిక మరమ్మతులను వెంటనే చేపట్టాలి. పట్టణ ప్రజలకు వినియోగంలో ఉండే హిందూ స్మశాన వాటిక పై అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరం. స్మశాన వాటిక లోని స్నానాల గదులు పూర్తిగా శిథిలావస్థలోకి చేరాయి. వెంటనే వాటి మరమ్మతులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

**- కుల సంఘాలు కు మున్సిపల్ నిధులు కేటాయిస్తారా..**
**- మదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య**



ప్రజలందరికీ ఉపయోగపడే హిందూ స్మశాన వాటిక పట్టించుకోకుండా కేవలం ఒక కుల సంఘానికి చెందిన స్మశాన వాటిక మరమ్మత్తులపై దృష్టి సారించడం విడ్డూరంగా ఉంది. ఐదు లక్షల రూపాయలను ఒక కుల సంఘానికి చెందిన స్మశాన వాటికకు ఎలా కేటాయిస్తారు. హిందూ స్మశాన వాటిక లోని నిర్మాణాలు పూర్తిగా శిథిలావస్థలోకి చేరాయి. వాటి మరమ్మతులను చేపట్టి పట్టణ అభివృద్ధి పై ఉన్న చిత్తశుద్ధి అధికారులు నిరూపించుకోవాలి.

## గణపతి నవరాత్రి పనులకు భూమిపూజ

సత్తుపల్లి ఆగస్టు17(ప్రజా జ్యోతి).
సత్తుపల్లి మండల,పట్టణ ఆర్యవైశ్య సంగం,వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 27వ తేదీ నుండి నిర్వహించబోయే 16వ



వాసవి గణపతి నవరాత్రి ఉత్సవముల భూమి పూజా కార్యక్రమం ఆదివారం ఉదయం శ్రీ కోదండ రామాలయ ప్రాంగణం వర్తక సంఘం ఆవరణలో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మహాగణపతి మరియు భూమాత పూజా కార్యక్రమాలు నిర్వహించి నవరాత్రి మండప నిర్మాణ పనులను ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ గత 15 సంవత్సరములుగా పూర్తిస్థాయి సహాయ, సహకారాలు అందిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ సంవత్సరం కూడా సభ్యులు వారి సహాయ సహకారాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కో చైర్మన్ శెట్టి శ్రీధర్, సభ్యులు గుడిమెట్ల గాంధీ, రతికంటి సత్యబాబు, గుండు ఉమామహేశ్వరరావు,గంగిశెట్టి జగదీష్ కుమార్,పోలిశెట్టి శ్రీ శివకుమార్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసుదేవరావు, మొరిశెట్టి సాంబశివరావు , మల్లూరు అంకమరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు శివనాథ ప్రభు, గుండు శ్రీనివాస్, మల్లూరు దిలీప్, వనమా నాగేశ్వరరావు, కిరణ్, గుడిమెట్ల ప్రసాద్, ఒంటిపల్లి ఆదినారాయణ, అడపా సత్యనారాయణ, బండారు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న రాములు కుటుంబాన్ని పరామర్శించిన కూసంపూడి మహేష్

సత్తుపల్లి ఆగస్టు17(ప్రజా జ్యోతి):
మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన ఉప్పు చిన్న రాములు ఇటీవల



అనారోగ్యంతో మృతిచెందినారు. ఆదివారం ఆయన దశదినకర్మ కావటంతో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో అద్దంకి అనిల్, చాంద్ పాషా,గుంద్ర రఘు, కోట రాజ్ కుమార్,ఉప్పు హనుమంతరావు,దేవుళ్ళ శ్రీను,రాయల వీరబాబు, వేముల పండు,తిరుపతి శ్రీను తదితరులున్నారు.

## కామారెడ్డి సీపీ తండ్రి రాములుకు నివాళులర్పించిన నారపోగు వెంకట్

తల్లాడ, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి న్యూస్):
తన స్నేహితుడు కామారెడ్డి పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర (ఐపీఎస్) తండ్రి, రిటైర్డ్ జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి ముదావత్ రాములు ఇటీవల



అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం జద్చర్లలోని ఈద్గాన్ పల్లిలో ఆయన దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ హాజరై ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతర వెంకట్ మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుని తండ్రి అకాల మృతి బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మేడ్చల్ జిల్లా జీఎస్టీ జాయింట్ కమిషనర్ నాగరాజు, ఐఆర్ఎస్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ తుమ్మల యుగంధర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో పని చేస్తున్న లింగమ్మ భర్త కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ,సాధు రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పాల్గొన్నారు.



## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మరో మారు అస్వస్థత

### నెల రోజుల లో మూడుసార్లు పునరావృతం ఆందోళన లో తల్లిదండ్రులు.

### ఆశ్రమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసిన విద్యార్థి సంఘాలు.

**కల్లూరు ఆగస్టు 17 ప్రజా జ్యోతి:** కల్లూరు పట్టణం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరో మారు విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగింది. గత 13 రోజుల క్రితం దాదాపు 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మరలా శనివారం12 మంది విద్యార్థులు సాయంత్రం 6:30 సమయం మెనూలో భాగంగా భోజనంలో క్యాబేజీ పకోడీ సాంబారు తినడం వలన రాత్రి సమయంలో విద్యార్థులకు తీవ్ర కడుపునొప్పి వాంతులు మోషన్స్ గురయ్యారు. హాస్టల్ నిర్వాహకులు వెంటనే విద్యార్థులను కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించగా. చికిత్స అందించిన ప్రభుత్వ డాక్టర్ వినీత్ పిల్లలకు ఎలాంటి ప్రాణహాని లేదని తెలియజేశారు. నెలలో మూడుసార్లు సమస్య పునరావృతం పై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల హాస్టల్ నిర్వాహకులు సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం అని, నిరంతర పరిశీలన చేయవలసిన అధికార



యంత్రాంగం సమస్య ఉత్పన్నం అయినా ప్రతిసారి నామమాత్ర చర్యలు తప్ప విద్యార్థుల సమస్యకు సరైన పరిష్కారం చూపించలేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కల్లూరు మండల తాసిల్దార్ పులి సాంబశివుడు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వసతి గృహాన్ని పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల చుట్టు పడిపోయిన ప్రహరీ గోడను వెంటనే పునర్ నిర్మించాలని, ప్రభుత్వం అధికారులు విద్యార్థుల సమస్య పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, డిమాండ్ చేశారు.

## పెసర రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### పంట నష్టపరిహారం అందించాలి

### పంటల భీమా పథకాన్ని అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రవతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఆదివారం కొనిజర్ల మండలంలో వైరా మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి పర్యటించారు.ఈ సందర్భంగా మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పెసర పంట పొలాలను భానోత్ చంద్రావతి పరిశీలించారు.పంట చేతికి వచ్చే సమయంలో కురిసిన వర్షాలకు పెసర రైతులకు భారీగా నష్టం జరిగింది .ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకునేందుకు నష్టపరిహారం అందించాలని ఆమె అన్నారు .అదేవిధంగా రైతులకు పంటల భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా అమలు చేస్తే పంటలు నష్టపోయినప్పుడు రైతులకు న్యాయం





జరుగుతుందని ఆమె అన్నారు. ఎంతోమంది రైతులు పెసర సాగు చేశారని చేతికి పంట వచ్చే సమయంలో కురిసిన వర్షాలకు పెసరకాయ కుళ్ళిపోయి బూజు పట్టడం జరిగిందని దీనితో పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు పెసర పంటను చూసి కన్నీటి పరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే గ్రామాలలో కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవటానికి తక్షణ చర్యలు తీసుకోవాలి: కచ్చల రంగారెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్రంలో అతివృష్టి అనావృష్టి



పరిస్థితుల్లో రాష్ట్ర రైతాంగం పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఆదుకో కోవటం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహా సభల ప్రచారంలో భాగంగా ఖమ్మం వచ్చిన సందర్భంగా ఖమ్మంలో జరిగిన జనరల్ బాడీని ఉద్దేశించి రంగారెడ్డి మాట్లాడుతూ నేడు ముందస్తుగా వర్షాలు కురవడం వలన రైతాంగం ముందస్తుగా వ్యవసాయం ప్రారంభించినారు. దానికి తగిన విధంగా వ్యవసాయ అధికారులు తగిన ముందస్తు చర్యలు తీసుకోకపోవటం వల్ల అనేక వెయ్య ప్రయాసలకు వచ్చి సాగు చేసినారు.తదనంతరం అనావృష్టి పరిస్థితులు ఏర్పడి పంటల పెరుగుదల ఆగిపోయింది ఈ పరిస్థితుల్లో గత పది రోజులుగా రాష్ట్రంలో అతివృష్టి పరిస్థితి ఏర్పడి చేతికి వస్తాయనుకున్న ఫైర్లు దెబ్బ తిన్నాయి పత్తి నీటి మునిగి భూములు ఊట తీసి పత్తి మొక్కలు ఎర్రబారి పూత పిందె రాలిపోయాయి నాటిన వరిచేలు నీట మునిగి కొట్టుకుపోయి తీవ్ర నష్టం జరిగింది చేతికి వచ్చిన పెసర పంట చెట్ల మీదనే మొలకలు వచ్చాయి ఈ పరిస్థితిని అంచనా వేయడం కోసం తక్షణమే వ్యవసాయ అధికారులు పురమాయించి పంట నష్టం వ్యవసాయ నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలీదు నాగేశ్వరరావు కోలేటి నాగేశ్వరరావు బీరెల్లి లాజర్ బందెల వెంకయ్య వేపాకుల శివలింగం గోకినపల్లి లలిత ఎస్ కే లాల్మియా తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ నిర్వహణ సన్నాహక సమావేశం

### గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల,ఉపాధ్యాయుల విస్తృత సమావేశం.

పాల్వంచ(రూరల్), ఆగస్టు 17,ప్రజా జ్యోతి:
కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల,ఉపాధ్యాయుల విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పూర్వ ఉపాధ్యాయులు చక్రవర్తి కాలేజీ ప్రిన్సిపాల్, గోగ్గేలా రమేష్ స్కూల్ ప్రిన్సిపాల్,శ్యామ్ కుమార్ సూతకాని,ఖాదర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్,విద్యార్థులు హాజరు అయ్యారు.పాల్వంచ పట్టణ పరిధి షాన్భాగ్ ఫంక్షన్ హాల్లో త్వరలో 3నెలల్లో జరగబోయే స్వర్ణోత్సవ వేడుక సన్నాహక సమావేశంలో 15 రకాల కమిటీ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చక్రవర్తి మాట్లాడుతూ 1975ఏర్పాటు అయినా గురుకుల పాఠశాలలో కిన్నెరసాని ప్రథమం అనీ,వేల మంది ఉన్నత స్థాయికు వెళ్లారని,ఖండాలు దాటి



ఎదిగిన అందరూ హాజరైయి.కన్నతల్లి లాంటి చదివిన పాఠశాల అభివృధి కోసం,గత అనుబంధం అనుభవని పాలుపంచుకోవాలనీ కోరారు.అన్నీ రకాల కమిటీ భాధ్యతతో విజయవంతం చేయాలనీ,అలాగే సమావేశంకు హాజరు అయ్యేలా గూగుల్ షిట్ లో నమోదు చేయాలనీ కోరారు.సుమారు వరకు 800మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలిపారు,గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు చనిపోయిన వారికీ మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు,ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల కార్యక్రమం విజయవంతం కోసం సలహాలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, సిబ్బంది పాల్గోన్నారు.

## తన్నీరు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి ఆగస్టు17(ప్రజా జ్యోతి ).
పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో చెందిన తన్నీరు కృష్ణవేణి



ఇటీవల మృతి చెందినారు. ఆదివారం దశదిన కర్మ కావడం తో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, దీపక్, కనపర్తి కుమారి, కాంగ్రెస్ అభిమానులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి ఆగస్టు17(ప్రజా జ్యోతి):
సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం పలు శుభకార్యాల్లో పాల్గొని ఆశీర్వదించినారు. పట్టణ శివారులోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో ఒగ్గు నరసింహారెడ్డి,విజయ వారి కుమారుడు గోకుల్ రెడ్డి స్రవంతి వారి



రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అభినందించారు. అదేవిధంగా మండల పరిధిలోని గంగారంలో గల వాసు గార్డెన్స్ లో బేతుపల్లి గ్రామానికి చెందిన బాల వెంకటేశ్వరరావు(లేటు), శ్రీదేవి వారి మనవడు హాసిని సాయి కార్తీక అన్నప్రాసనలో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించినారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మలిరెడ్డి మురళి రెడ్డి, మిట్టపల్లి రమణ,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మంత్రి పర్యటనను జయప్రదం చేయండి

ఇల్లందు, ఆగస్ట్ 17, ప్రజాజ్యోతి:
ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు, టేకులపల్లి మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు



మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీ సీఈఆర్ క్లబ్ ప్రక్కన నిర్మించిన మినీ స్టేడియం ప్రహరీ గోడ, లైటింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిదంగా మండలంలో రూ. 6 కోట్లతో నిర్మించనున్న మేడిగుంట - రాంచంద్రపురం బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. లలితాపురం గ్రామంలో రూ. 3.06 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు భోళ్ల సూర్యం, మెట్ల కృష్ణ, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, జాఫర్, కిన్నెర నర్సయ్య, సుదర్శన్ కోరి, మూతి కృష్ణ, సైదా మియా తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఉత్సవాలకు శ్రీకారం

చర్ల, ఆగష్టు17:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో ఆదివారం గణేష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో



నిర్వహించే విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలకు కమిటీ సభ్యులు శ్రీకారం చుట్టారు . విఘ్నేశ్వరుని విగ్రహ దాతలు ఇర్పవడ్ల సతీష్ నవీన దంపతులచే అర్చక స్వాములు మాగి విశ్వనాథ శర్మ కార్తీక్ శర్మ నేతృత్వంలో అట్టహాసంగా సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాల నడుమ పందిరి ముహూర్తం వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ యూత్ కమిటీ సభ్యులు గోసంగి నాగేంద్ర సాంబ ప్రేమ్ తరుణ్ అరుణ్ నాయుడు రాజ్ కుమార్ పోలూరి రాము సంపత్ శ్రీకరన్ రెడ్డి (బాబి) రమాదేవి శ్రావణి కోటేష్ సాయి కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

మొదటిపేజీ తరువాయి..

నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు. అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు. ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.

## వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌ను వ్యాక్సిన్ రాజధానిగా ఎదగడమేకాకుండా ఫార్మా, ఐటీ, హెల్త్‌కేర్, సీడ్ ఎగుమతుల్లో నగరం అగ్రగామిగా నిలిచిందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్), రీజినల్ రింగ్ రైలు, మెట్రో విస్తరణ వంటి మెగా ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని పెంచి కొత్త అభివృద్ధి



అవకాశాలను కలిగిస్తాయని తెలిపారు. వరంగల్ విమానాశ్రయం పునరుద్ధరణ, ఆదిలాబాద్ ఎయిర్‌బేస్‌ను కమర్షియల్‌గా మార్చే ప్రయత్నాలు రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కేంద్రం నుంచి తెలంగాణ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్నాలజీ, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి జరుగుతోందని చెప్పారు. ప్రజలు దేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్న ప్రధాని పిలుపునకు స్పందించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జయదీప రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల ప్రదర్శనలో 70కి పైగా డెవలపర్లు, 300కి పైగా రెరా అనుమతి ఉన్న ప్రాజెక్టులు పాలుపంచుకోగా.. డెవలపర్లకు సుమారు రూ.400కోట్ల వ్యాపారావకాశాలు వచ్చినట్టు తెలిపారు. ఈ ప్రదర్శనకు 50వేల మందికి పైగా సందర్శకులు వచ్చారు. కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రతినిధులు బి.జగన్నాథరావు, కాంతి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధింపు సరికాదు..

### రాజ్యాంగపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం సుప్రీంకోర్టుకు కేంద్రం కీలక నివేదిక

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధిస్తే రాజ్యాంగపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అలా చేయడం ద్వారా ప్రభుత్వ అంగాలకు తనకు రాజ్యాంగం ఇవ్వని అధికారాన్ని అందిపుచ్చుకొని పెత్తనం చెలాయించే అవకాశం ఉందని హెచ్చరించింది. రాజ్యాంగపరమైన సమస్యలు వస్తాయని, సున్నితమైన అధికార విభజనలో అసమతుల్యతకు దారితీస్తుందని పేర్కొంటూ సుప్రీంకోర్టుకు లిఖితపూర్వకంగా సమర్పించింది. 'రాజ్యవ్యవస్థలోని ఒక అంగం వైఫల్యం, లేదా తప్పిదాన్ని సాకుగా చూపి మరో అంగం రాజ్యాంగం తనకు ఇవ్వని అధికారాన్ని చెలాయించడం సాధ్యం కాదు. ప్రజా ప్రయోజనం పేరుతోనో, రాజ్యాంగ విలువల పేరుతోనో మన రాజ్య వ్యవస్థలోని ఒక అంగం మరో అంగానికి సంబంధించిన అధికారాలను కబళిస్తే అది రాజ్యాంగ పరమైన గందరగోళానికి దారితీస్తుంది. మన రాజ్యాంగ నిర్మాతలు అలాంటి పరిస్థితిని ఊహించలేదు' అని అత్యున్నత న్యాయస్థానానికి నివేదించింది. శాసనసభ నివేదించిన బిల్లుల్ని గవర్నర్ పాస్ చేయడం లేదని, తొక్కి పెడుతున్నారంటూ తమిళనాడు గవర్నమెంట్ దాఖలు చేసిన వ్యాజ్యానికి స్పందించిన సుప్రీంకోర్టు.. గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధించింది.

# పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి ముప్పు

- పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రనిదే
- పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలం ఇవ్వాలి
- మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు
- పత్రికా సమావేశంలో రాజ్యసభ సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్

భద్రాచలం టౌన్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి): పోలవరం ప్రాజెక్ట్ కారణంగా గోదావరి నదీ ప్రవాహం వెనక్కి రావటం వల్ల భద్రాచల పట్టణమే కాక పరిసర గ్రామాలకు ముప్పు మరింత పెరిగిందని సిపిఎం రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్ తెలిపారు. గోదావరి వరదలు ప్రతి ఏటా భద్రాచల పట్టణాన్ని ముంచెత్తుతున్నాయని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో రాగానే ఈ వరదల తీవ్రత పెరగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం కాపర్ డ్యాం వల్ల ప్రజలు ఇప్పటికే గృహ నష్టాలు, జీవనోపాధి తో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. పోలవరం వల్ల ఉత్పన్నమయ్యే బ్యాక్ వాటర్ ముంపు పట్టణ అభివృద్ధికి అడ్డంకి మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమస్యను కేంద్రం అత్యవసరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో భద్రాచలానికి తిరుగులేని నష్టం సంభవిస్తుందని ఆయన అన్నారు. చారిత్రిక నేపథ్యం గల భద్రాచలం శ్రీరాముని దేవాలయం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత విడాలని అన్నారు.

**పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రానిదే:**

పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌గా కేంద్రం స్వయంగా గుర్తించినందున దాని ప్రభావం వల్ల కలిగే ప్రతి సమస్యకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బ్రిటాస్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ముంపు ప్రాంతాలు పెరుగుతున్నాయి. కాని పునరావాసం ఇంకా పూర్తికాలేదు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యత నుంచి తప్పించుకోవడం కేంద్రానికి సాధ్యం కాదు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని గుర్తుచేశారు. ప్రాజెక్ట్ వ్యయ భారం పునరావాసం పరిహారం చెల్లింపులు రక్షణ గోడల నిర్మాణం అన్నీ కేంద్రం తీసుకోవాల్సిన చర్యలని బ్రిటాస్ స్పష్టం చేశారు

**పరిపాలనా సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలానికి ఇవ్వాలి:**

భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఇప్పటికీ వేరే మండలాల్లో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్రిటాస్ అన్నారు. రోజువారీ పనులు విద్య, వైద్యం, రవాణా వంటి అంశాల కోసం ఈ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే ఆధారపడుతున్నప్పటికీ పరిపాలనా పరంగా వెనుకబడి పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గ్రామాల విలీనం ద్వారా అభివృద్ధితో పాటు, ప్రభుత్వ పథకాలు చేరుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే 5 సెకండ్లలో ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలపవచ్చని అన్నారు. అలాగే పట్టణ విస్తరణ సహజంగా జరుగుతూ భవిష్యత్



అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన గట్టిగా కోరారు.

**స్వాతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ ను పొగడడం ప్రధాని బాధ్యత రాహిత్యం:**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన సందర్భమని అలాంటి వేదికపై ప్రధానమంత్రి ఒక్క సంస్థను మాత్రమే పొగడటం దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని బ్రిటాస్ విమర్శించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు రైతు కూలీలు విద్యార్థులు మహిళలు అందరూ ప్రాణత్యాగాలు చేశారు. అనేక విప్లవకారులు ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. అలాంటి సందర్భంలో కేవలం ఆర్ఎస్ఎస్‌ను మాత్రమే ప్రస్తావించడం చరిత్రను వక్రీకరించడం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని స్వాతంత్ర దినోత్సవ వేదికపై ఇచ్చే ప్రతి మాట దేశానికి మార్గదర్శకం కావాలని కానీ అందుకు భిన్నంగా స్వాతంత్రోద్యమంతో ఏమాత్రం సంబంధంలేని, బ్రిటిష్ వారికి లొంగిపోయి క్షమాపణలు కోరిన ఆర్ ఎస్ ఎస్ ను గొప్ప సంస్థగా పొగడడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బ్రిటాస్ స్పష్టం చేశారు.

**మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు?:**

భారత అమెరికా వాణిజ్య సంబంధాలపై మాట్లాడిన బ్రిటాస్ ప్రధాని మోడీపై ఎద్దేవా చేశారు. మోడీ ట్రంప్‌తో స్నేహం పెంచుకున్నానని చెబితే ఆ స్నేహం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడకపోతే దాని అర్థం ఏమిటి ఇప్పటికీ అమెరికా భారత ఉత్పత్తులపై అధిక సుంకాలు వేస్తోంది. రైతులు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు దీని వల్ల ఇబ్బందులు పడుతున్నాయి. నిజమైన స్నేహం ఉంటే ఈ సుంకాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. కానీ మోడీ ట్రంప్ సంబంధం మాటలకే పరిమితమైందని అది ప్రజలకు లాభం చేకూరలేదని స్పష్టమవుతోంది అని బ్రిటాస్ వ్యాఖ్యానించారు. పోలవరం బ్యాక్ వాటర్ నుంచి భద్రాచలం రక్షణ, పునరావాస సమస్య, గ్రామాల విలీనం, స్వాతంత్ర దినోత్సవం బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు ఇలా పలు అంశాలపై జాన్ బ్రిటాస్ సమగ్రంగా స్పందించారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

"ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుంది. అందువల్ల కేంద్రం బాధ్యతగా ముందుకు రావాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎం.బి నర్సారెడ్డి పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ కృష్ణ బండారు శరత్ బాబు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# కన్నుల పండగగా శ్రీ వేణుగోపాల స్వామి పాలఉట్లు

**పాలఉట్లను కొట్టేందుకు పోటీ పడ్డ కురవ యాదవులు**

**శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శనం చేసుకున్న మంత్రి వాకిటి శ్రీహరి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అతీ పురాతనమైన శ్రీ



వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండగగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని శనివారం రాత్రి 11:51 నిమిషాలకు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మధ్య శ్రీకృష్ణుని ఉయ్యాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆదివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తెల్లవారుజామున శ్రీ వేణుగోపాల స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శనం చేసుకునేందుకు తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయానికి పోటెత్తారు. శ్రీ వేణుగోపాల స్వామివారిని భక్తులు దర్శనం చేసుకుని అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పాల్గొని అన్న తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం 6 గంటల సమయంలో ఆలయ ప్రాంగణంలో శ్రీ



వేణుగోపాల స్వామి వారి పాలఉట్ల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శనం చేసుకొని పాలఉట్ల కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులతో కలిసి తిలకించారు. పాలఉట్ల సందర్భంగా వర్షాన్ని కూడా లెక్కచేయకుండా భక్తులు శ్రీ వేణుగోపాల స్వామివారిని పల్లకిలో భజన కీర్తనలతో, డప్పు చప్పుడుల మధ్య పాలఉట్ల స్తంభం చెట్టు ప్రదర్శనలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ కురువ యాదవులు పాలఉట్లను కొట్టేందుకు పాలఉట్ల స్తంభంపైకి ఒకరిపై ఒకరు ఎక్కుతూ పాలఉట్లను కొట్టేందుకు పోటీపడుతూ పాలఉట్లను కొట్టారు. పాలఉట్లను చూసేందుకు మఖ్తల్ పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల మంచి విచ్చేసిన వేలాది మంది భక్తులతో




ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులతో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం శ్రీకృష్ణుడు నడయాడిన నందనవనాన్ని తలపించింది. పాలఉట్లు కొట్టిన కురవ యాదవులకు మంత్రి వాకిటి శ్రీహరి రెండు తులాల వెండి కడియాలను బహూకరించారు. స్వామివారి పాలఉట్ల అనంతరం స్వామివారిని పల్లకిలో ఉంచుకొని భక్తులు భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించే ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, శంకరోళ్ళ రవికుమార్ ఆలయ కమిటీ సభ్యులు,భజన బృందం, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో కొలువుల జాతర

మొదటిపేజీ తరువాయి..

నియామకానికి అధికారులు చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఈ మేరకు నియామకాల భర్తీకి అనుమతి కోరుతూ ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వానికి తాజాగా కొన్ని ప్రతిపాదనలు పంపింది. ఇందులో ఆర్టీసీ కీలక అంశాలను ప్రస్తావించింది. 2013 నుంచి ఆర్టీసీలో కండక్టర్ల నియామకాలు లేకపోవడంతో ఉన్న సిబ్బందితోనే ప్రస్తుతం సేవలు కొనసాగిస్తున్నట్టు తెలిపింది. అంతేకాకుండా ప్రతి ఏడాది ఉద్యోగుల పదవీ విరమణ కారణంగా ఆర్టీసీ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని.. దీంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం విపరీతంగా పెరిగినట్టు ఆర్టీసీ పేర్కొంది. ఇలాంటి



పరిస్థితుల్లోనూ సంస్థను సజావుగా నడుపడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని కొత్త నియామకాలకు అనుమతి ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరినట్టు తెలుస్తోంది. అయితే నిజానికి సంస్థలో డ్రైవర్లు, కండక్టర్లతో పాటు ఇతర విభాగాల్లో కూడా కలిపి మొత్తం 3,035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు ముందుగా కండక్టర్ అనుమతులు వచ్చిన వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## వచ్చే 3 రోజులు అతిభారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు తెలంగాణ సెంట్రల్, ఈస్ట్ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. భద్రాద్రి, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇక హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురువనున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. జంట నగరాల్లో వచ్చే 24 గంటల్లో 30 నుంచి 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. ఇప్పటికే వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం చేశాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. ఇక ఆదిలాబాద్, జనగాం, భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.
సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురవనున్నాయి. మంగళవారం కూడా అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని అంచనా వేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మేరకు వాతావరణ కేంద్రం ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం సోమవారం బలహీన పడనుంది. మరోవైపు అదే రోజు పశ్చిమ వాయువ్య దిశలో మరొక అల్పపీడనం ఏర్పడనుంది. దీంతో ఈ వారమంతా విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967